జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 7 సంచిక 98 | హైదరాబాద్, జూన్ 22 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00




## నేడు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో...

# కేసీఆర్ బిజీ బిజీ..

హైదరాబాద్: దశాబ్ది ఉత్సవాల చివరి రోజు (గురువారం) ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు షెడ్యూల్ బిజీగా కనిపిస్తోంది. ఉదయం మొదలుకుని రాత్రి దాకా చాలా కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరులో ఆసియాలో అతిపెద్దదైన 'డబుల్ బెడ్‌రూం' గృహ సముదాయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే దశాబ్దాల కల ప్రత్యేక తెలంగాణ సాకారమైన వేళ ఉద్యమ నేపథ్యంలో ప్రాణత్యాగం చేసిన వారిని నిత్యం స్మరించుకునేలా హుస్సేన్‌సాగర్ తీరాన నిర్మించిన తెలంగాణ అమర వీరుల అఖండ జ్యోతిని సీఎం కేసీఆర్ ఆవిష్కరించనున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా కొండకల్‌లో మేధా సర్వో గ్రూప్ నిర్మించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో 200 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. సాయంత్రం సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల ముగింపు సభలో సీఎం పాల్గొననున్నారు. ఇట్లా పొద్దంతా సీఎం కేసీఆర్ పలు రకాల ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా ఉండనున్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియెట్ సమీపంలో అద్భుతంగా నిర్మించిన అమర వీరుల అఖండ జ్యోతిని 22న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు.

(మిగతా 2లో..)

## న్యూయార్క్ నగరంలో...

# మోదీ యోగా.. గిన్నీస్ రికార్డ్

న్యూయార్క్: అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండో రోజు కార్యక్రమాలను మొదలుపెట్టారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి భవనం ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దౌత్యవేత్తలు, పలువురు ప్రముఖులతో కలిసి ఈ ఈవెంట్‌లో భాగస్వాములయ్యారు. యోగా నిజంగా విశ్వవ్యాప్తమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. యూఎన్‌వో ప్రధాన కార్యాలయ ఆవరణ ఉత్తరభాగంలో భారత్‌లో తయారైన యోగా మ్యాట్‌లపై




యోగా చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రధాని మోదీ ఆగి మరీ నమస్కరించారు.యోగా అన్ని వయసుల వారిదని, అన్ని విశ్వాసాలు, సంస్కృతులకు చెందినవారు పాటించవచ్చునని మోదీ సూచించారు. యోగాను ఎక్కడైనా అభ్యసించొచ్చని చెప్పారు. యోగా చేసినప్పుడు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతత లభిస్తాయన్నారు. మానసికంగా సంతృప్తి చెందుతామని సూచించారు. కేవలం చాప మీద వ్యాయామం చేయడంగా భావించొద్దని అన్నారు. యోగా అనేది ఒక జీవన విధానమని గుర్తించాలన్నారు. "యోగాకు కాపీరైట్స్, పేటెంట్, రాయల్టీలు ఉండవు. యోగా ఉచితం. ఒంటరిగా లేదా సమూహంగా, టీచర్ నుంచి నేర్చుకోవచ్చు లేదా స్వయంగానైనా చేసుకోవచ్చు. యోగా విశ్వజనీనమైనది. అన్ని ఆచార, సంస్కృతులకు చెందినది" అని వ్యాఖ్యానించారు. కాగా ఈ కార్యక్రమం తర్వాత ఆయన వాషింగ్టన్ బయలుదేరారు.

(మిగతా 2లో..)

## తెలంగాణకు మరో...

# భారీ పెట్టుబడి.. మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు అంతర్జాతీయ సంస్థలు తరలివస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి ప్రారంభించాయి. తాజాగా బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత బ్యాంకింగ్ సంస్థ లాయిడ్స్ గ్రూప్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. లాయిడ్స్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు మంత్రి కేటీఆర్‌తో భేటీ అయ్యారు.తమ సాంకేతిక కేంద్రాన్ని త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ ముందుకు వచ్చినట్లు కేటీఆర్ తెలిపారు. తొలి ఆరు నెలల్లోనే 600 మందిని లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ నియమించుకోనుంది. అమెరికా, యూకే పర్యటనల్లో భాగంగా మే 13వ తేదీన లాయిడ్స్ బృందంతో సమావేశమైనట్లు కేటీఆర్ తెలిపారు. అతి తక్కువ వ్యవధిలోనే హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడంపై మంత్రి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. 2.8 కోట్లకు పైగా కస్టమర్లతో రిటైల్ అండ్ వాణిజ్య విభాగాల్లో లాయిడ్స్ సంస్థ సేవలందిస్తుంది.

# పొత్తులపైనే కాంగ్రెస్ ఫోకస్..

**జూపల్లితో చర్చించిన రేవంత్, కోమటిరెడ్డి.. పొంగులేటితోనూ..**



హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ రాష్ట్ర కాంగ్రెస్ చేరికలపై ఫోకస్ పెట్టింది. ఎప్పుడూ లేని విధంగా అంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేస్తూ పలువురు నాయకులను పార్టీలోకి చేర్చుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే బుధవారం జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే ముందుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంటికి వెళ్లిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. ఆ తర్వాత జూపల్లి ఇంటికి చేరుకున్నారు. జూపల్లి కృష్ణారావుతో పార్టీలోకి చేరికపై చర్చించిన అనంతరం ముగ్గురు కలిసి పొంగులేటి శ్రీనివాసరావు దగ్గరకు వెళ్లనున్నారు. అయితే జూపల్లితో చర్చించిన వీరు అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి 'పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం జూపల్లి, గుర్నాథ్ రెడ్డి, దామోదర్ రెడ్డి గతంలో బీఆరెస్‌లో చేరారు. తొమ్మిదేళ్లు గడిచినా కేసీఆర్ పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయలేదు. అందుకే వారంతా కేసీఆర్‌పై తిరుగుబావుటా ఎగరేశారు. పాలమూరు జిల్లా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అందుకే వారిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడానికి వచ్చాం. తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ కోసమే ఈ చేరికలు. ఈ చేరికలు తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకే. వీళ్లే కాదు.. ఇంకా చాలా మంది కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మంచి ముహూర్తంలో వీరంతా కాంగ్రెస్‌లో చేరుతారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్రియాశీలకం చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయి' అన్నారు.

# గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం..!




హైదరాబాద్ : గృహలక్ష్మి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. జీవో ఎంఎస్25ని విడుదల చేసింది. మహిళ పేరు మీదనే ఇల్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొంది. లబ్ధిదారులు తమకు ఇష్టమైన డిజైన్ ఎంపికకు వెసులుబాటు కల్పించింది. పథకం ద్వారా లబ్ధిపొందిన ఇంటిపై ప్రభుత్వంచే ఆమోదించబడిన గృహలక్ష్మి లోగోను ఏర్పాటు చేయనుండగా.. సంబంధిత కుటుంబం ఫుడ్ సెక్యూరిటీ కార్డును కలిగి ఉండాలని సూచించింది. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో, జీహెచ్ఎంసీలో కమిషనర్ ఆధ్వర్యంలో పథకం అమలు చేయనున్నారు. రెండు గదులతో ఆర్‌సీసీ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం ప్రభుత్వం అందించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరమన్నారు. సీఎం కేసీఆర్ మానసపుత్రిక గృహలక్ష్మి పథకమని, సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు రూ. 3లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు, మొత్తం 4లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. మనసున్న సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడం సీఎం కేసీఆర్ ఆశయమని, గృహలక్ష్మి పథకం పేదలకు అందిస్తున్న వరమని చెప్పారు. ఇదిలా ఉండగా.. సొంత జాగా ఉండి ఇండ్లు కట్టుకునే కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రకటించిన విషయం తెలిసిందే. పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుతలో 4లక్షల మందికి రూ. 3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు (మిగతా 2లో..)




## చేవెళ్ల వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 22 లక్షల 50 వేల విరాళం

**విరాళం అందించిన జడ్పిటిసి మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి.**





చేవెళ్ల జూన్ 21, (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కొరకై జడ్పిటిసి సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి రూ. 22 లక్షల 50 వేల రూపాయలను ఆలయంలో షెడ్యూల్ నిర్మించుటకు విరాళంగా ఇచ్చారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య. ఆలయ అర్చకులతో కలిసి షెడ్డు నిర్మాణ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం..!

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని మార్చి 9న జరిగిన కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నది. గతంలో శాసనసభలో ఆమోదం పొందిన విధంగా సొంత జాగా ఉన్న వారికి ఇండ్లు కట్టించే కార్యక్రమానికి 'గృహలక్ష్మి' పథకంగా ప్రభుత్వం నామకరణం చేసింది. గృహలక్ష్మి పథకం కింద 4లక్షల మందికి ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించి.. 4లక్షల్లో ఒక్కో నియోజకవర్గానికి 3వేల చొప్పున 119 నియోజకవర్గాల్లో ఇండ్లు నిర్మించనుండగా.. మరో 43వేల ఇండ్లు రాష్ట్ర కోటాలో అనుమతి ఇవ్వనున్నారు. పథకం కింద లబ్ధిదారులకు రూ. 3లక్షల ఆర్థిక సాయాన్ని మూడు దఫాలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ పథకానికి రూ. 12వేలకోట్లు ఖర్చవుతాయని అంచనా వేసిన ప్రభుత్వం.. ఈ మేరకు బడ్జెట్‌ను నిధులను సైతం కేటాయించింది. పథకాన్ని జులై నుంచి ప్రారంభించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

## మోదీ యోగా.. గిన్నీస్ రికార్డ్

(మొదటి పేజీ తరువాయి)

**గిన్నీస్ వరల్డ్ రికార్డ్...**

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఆవరణలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన యోగా కార్యక్రమంలో గిన్నీస్ బుక్ రికార్డును సొంతం చేసుకుంది. అత్యధిక దేశాలకు చెందిన పౌరులు పాల్గొన్న యోగా కార్యక్రమంగా ఈ ఈవెంట్ రికార్డును దక్కించుకుంది. ఈ మేరకు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు తెలిపారు. కాగా అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

## హైదరాబాద్‌లో గ్లోబల్ టెక్నికల్ సెంటర్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన స్పెషాలిటీ కెమికల్స్ తయారీదారు క్రోడా

జూన్ 21, 2023: స్మార్ట్ సైన్స్‌ని ఉపయోగించి అధిక-పనితీరును చూపించే పదార్థాలు, జీవితాలను మెరుగుపరిచే పరిష్కారాలను రూపొందించే క్రోడా ఇంటర్నేషనల్ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ భారతదేశంలోని హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో తన కొత్త గ్లోబల్ టెక్నికల్ సెంటర్‌ను ప్రారంభించింది. లైఫ్ సైన్సెస్ కోసం అధిక పనితీరు కలిగిన ఔషధ పదార్థాలు, సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు క్రోడా నిరంతర నిబద్ధతలో ఈ పెట్టుబడి ఒక భాగం కాగా, జీవితాలను మెరుగుపరచేందుకు స్మార్ట్ సైన్స్‌ను ఉపయోగించాలనే కంపెనీ ఉద్దేశ్యాన్ని బలోపేతం చేస్తుంది. క్రోడా అధికారికంగా గ్లోబల్ టెక్నికల్ సెంటర్ వద్ద రిబ్బను కత్తిరించి లైఫ్ సైన్సెస్ అధ్యక్షుడు డానియెల్ పియర్‌జెంటిలి వేడుకగా ప్రారంభించారు. 'జీనోమ్ వ్యాలీ'లోని ఈ కేంద్రం, తన ఔషధ వినియోగదారులకు అధునాతన మరియు స్థిరమైన పరిష్కారాలను అందించేందుకు క్రోడా సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు 'ప్రపంచ ఫార్మసీ'గా భారతదేశపు స్థానాన్ని సమర్థించే కీలకమైన కేంద్రమైన తెలంగాణలో క్రోడా ఉనికిని నెలకొల్పేందుకు ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఈ తాజా విస్తరణ కొత్త పదార్థాల అభివృద్ధి, అప్లికేషన్ డేటా ఉత్పత్తి మరియు చిన్న మాలిక్యూల్ మరియు బయలాజిక్ అప్లికేషన్‌ల శిక్షణపై దృష్టి సారిస్తూ, ఔషధ పరిశ్రమకు ప్రత్యేక పరిష్కారాలను అందించేందుకు కంపెనీకి వీలు కల్పిస్తుంది. అభివృద్ధి సమయంలో తమ ఫార్ములేషన్ సవాళ్లను పరిష్కరించడంలో, ట్రబుల్‌షూట్‌ని వేగంగా పూర్తి చేసే దిశలో సహాయం చేసేందుకు వినియోగదారులతో కలిసి హౌసింగ్ సహకార పనిపై ఈ సౌకర్యం దృష్టి పెడుతుంది. క్రోడా గ్లోబల్ సేఫ్టీ స్టాండర్డ్స్ ప్రకారం, కొత్త కేంద్రంలో పనిచేసే వారి భద్రతను నిర్ధారించేలా కచ్చితత్వపు చర్యలు తీసుకున్నారు. క్రోడా ఇటీవల గుజరాత్‌లోని దహేజ్‌లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ తయారీ కర్మాగారాన్ని ప్రారంభించి కొత్త మైలురాయిని నెలకొల్పింది.

# కార్పొరేట్ పాఠశాలలకు తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య**

**నేటి విద్య రేపటి భవిష్యత్ కు ఆధారం**

**మెరుగైన విద్యను అందించడమే కేసీఆర్ లక్ష్యం**

**విద్యార్థులకు నోటు పుస్తకాలు యూనిఫాం పంపిణీ**

**కందడ గ్రామంలో సైన్స్ ల్యాబ్ డిజిటల్ క్లాస్ రూమ్స్ డైనింగ్ హాల్ ప్రారంభం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాల యాదయ్య**









చేవెళ్ల జూన్ 21, (ప్రజాపాలన):తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని కందావాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి శ్రీ పెట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్స్ డైనింగ్ హాల్ ను ప్రారంభించారు. డిజిటల్ క్లాసులను విద్యార్థులకు ఏ విధంగా వివరిస్తారో ఉపాధ్యాయుని ద్వారా విద్యార్థుల కు అర్థమయ్యే విధంగా వివరించేలా తెలియజేశారు. విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, అందజేశారు. కందాడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న శిరీష అనే విద్యార్థి 10/10 మార్క్స్ సాధించినందుకు, అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, సీఎం కేసీఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాతనిస్తూ, కార్పొరేట్ పాఠశాలను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలకు సకల హంగులు కల్పించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలే అభివృద్ధి పరచడమే లక్ష్యంగా మన ఊరు మన బడి' బస్తీ మన బడి' సకల వసతులతో ఆధునికీకరించిన ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది అన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్య బాగుంటేనే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని పిల్లలకు సంపూర్ణ పోషక ఆహారం అందిస్తే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని విద్య, వైద్యం మీద గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో సీఎం కేసీఆర్ సారథ్యంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, కొత్తగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు ఆంగ్ల విద్యను ప్రోత్సహిస్తూ, ప్రతి విద్యార్థి ఆంగ్లంలో చదవడానికి మాట్లాడడానికి వీలుగా ఉండే విధంగా ఆంగ్లంలో బోధించడం వంటి పది రూపాయలు కల్పించినత్ఫలితాలను వచ్చే విధంగా కృషి చేస్తుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన 'సర్కారు విద్య'కు తెలంగాణ ప్రభుత్వం జీవం పోసింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరిక సంఖ్య గణనీయంగా పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఈ స్కూలు ఎలా ఉండేదో ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి ద్వారా ఎలా ఉందో చూస్తే మీకే అర్థమవుతుంది అన్నారు. పిల్లలకు కావాల్సిన మౌలిక అన్ని వసతులు ఏర్పడ్డాయి మన ఊరు మనబడిలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారు ఈ సంవత్సరంలో పిల్లల కావలసిన నోట్ బుక్కులను కూడా ప్రభుత్వమే ఇస్తుంది, ఈ సంవత్సరం పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి అని ప్రభుత్వం రాగి జావా కూడా అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారపల్లి మాలతి కృష్ణారెడ్డి ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, స్థానిక సర్పంచ్, అరుంధతి సాయి రెడ్డి, ఎంపీటీసీ రవీందర్ యాదవ్, ఏఎంసి చైర్మన్ బలవంత రెడ్డి, ఎంఈఓ సయ్యద్ అక్బర్ ఎమ్మార్వో శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొనారు

# కేసీఆర్ బిజీ బిజీ

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని రూ. 177.50 కోట్లు వెచ్చించి నిర్మించారు. ఓ వైపు హుస్సేన్ సాగర్, మరో వైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ మధ్య దీన్ని నిర్మించారు. కాగా, ప్రపంచంలోనే అతి పెద్దదైన అతుకులు లేని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేయడం దీని ప్రత్యేకత. గురువారం సాయంత్రం 5 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి స్మారక చిహ్నం వరకు ఆరు వేల మంది కళాకారులు ప్రదర్శన చేయనున్నారు.

సాయంత్రం 6.30 గంటలకు సీఎం కేసీఆర్ ఈ ప్రాంగణానికి చేరుకుంటారు. 12 తుపాకులతో అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన తరువాత అమరజ్యోతిని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత శిఖరాగ్రానికి చేరుకుంటారు. ఇక అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రముఖ కార్యకర్త, ఎమ్మెల్సీ దేశపతి పాట పాడనున్నట్టు తెలుస్తోంది. తరువాత కొవ్వొత్తులు ప్రదర్శించి పది వేల మంది అమరవీరులకు నివాళులర్పిస్తారు.

**800 డ్రోన్లతో ప్రదర్శన, లేజర్ షో**

ఆ తరువాత సీఎం కేసీఆర్ ప్రసంగం ఉండనుంది. ఇక 800 డ్రోన్లతో ప్రదర్శనతో పాటు అమరవీరుల కోసం జోహార్ అనే అక్షరాలతో స్మారక చిహ్నంపై లేజర్ షో ఉంటుంది. ఇక అమర వీరుల అఖండ జ్యోతికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. మొదటి అంతస్తులో మ్యూజియం, ఫొటో గ్యాలరీ ఉంది. రెండో అంతస్తులో 500 మంది కెపాసిటీ ఉన్న కన్వెన్షన్ హాల్, లాబీ ఏరియా ఉన్నాయి. మూడో అంతస్తు, టెర్రర్ అంతస్తులో రెస్టారెంట్, ఓపెన్ టెర్రస్ సిట్టింగ్ ఏరియాలున్నాయి.

**డిగ్నిటీ హౌసింగ్ టౌన్‌షిప్ ప్రారంభం**

అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ 'డబుల్ బెడ్‌రూం' పథకం ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఆర్సీపురం మండలం కొల్లూరులో రెండో దశలో భాగంగా నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందించనున్నారు. "డిగ్నిటీ-హౌసింగ్ టౌన్‌షిప్"లో బాగంగా 15,660 ఫ్లాట్స్‌ను నిర్మించారు. గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఉచితంగా అందిస్తున్న అతిపెద్ద హౌసింగ్ ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం.

**రూ. 1474.75 కోట్లుతో 117 బ్లాక్స్**

కార్పొరేట్ స్థాయి అపార్ట్‌మెంట్ స్థాయిలో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 1474.75 కోట్లు ఖర్చు చేసింది. 117 బ్లాక్స్‌లో గృహాల నిర్మాణాలు చేపట్టారు. అవసరాన్ని బట్టి ప్రతి బ్లాక్ రెండు లేదా మూడు స్టేయిర్ కేస్ ను ఏర్పాటు చేశారు. స్టిల్ట్ పార్కింగ్ తో పాటు పెవ్ బ్లాక్, వాచ్ మెన్ గది ఏర్పాటు చేశారు. ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫిటింగ్, 8 మంది కెపాసిటీ గల ప్రతి బ్లాక్‌కు రెండు చొప్పున 234 లిఫ్ట్‌లను ఏర్పాటు చేశారు. లిఫ్ట్, గృహాలకు నిరంతర విద్యుత్ కోసం పవర్ బ్యాక్ అప్ కోసం ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు- చేశారు.

**రైల్వేకోచ్‌ల తయారీ పరిశ్రమ ప్రారంభం**

సీఎం కేసీఆర్ షెడ్యూల్‌లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామ సమీపంలో వందేభారత్, మెట్రో కోచ్‌లు తయారు చేసే మేధా సర్వోగ్రూప్ రైల్వేకోచ్ పరిశ్రమను ప్రారంభించనున్నారు. ఇది ప్రైవేటు రంగంలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ. ఆ సంస్థ రూ. 1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రాథమికంగా ఉత్పత్తి చేపడుతున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నడుస్తున్న రెండు వందేభారత్ రైళ్లకు ఈ ఫ్యాక్టరీ పరికరాలనే వినియోగిచారు. ఇప్పటికే 160 బోగీలు సరఫరా చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మరో 75 ఎకరాల్లో వ్యాగన్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా పరిశ్రమలో భద్రతా ఏర్పాట్లను హెచ్ఎండీఏ కమిషనర్ అర్వింద్‌కుమార్, సంగారెడ్డి కలెక్టర్ శరత్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పరిశీలించారు. కొల్లూరులో రెండు పడక గదుల ఇళ్ల ప్రారంభోత్సవం అనంతరం సీఎం నేరుగా కొల్లూరు అవుటర్ నుంచి ముత్తంగి జంక్షన్ వద్ద దిగి రైల్వేకోచ్‌కు చేరుకుంటారు.

# సీఎం కేసీఆర్ చేతుల మీదుగా డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ..

## అధునాతన సౌకర్యాలతో కూడిన టౌన్‌షిప్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి గురువారం డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ చేయనున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలోని ఆర్సీపురం మండలం కొల్లూరులో రెండో దశలో భాగంగా నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందించనున్నారు. డిగ్నిటీ హౌసింగ్ టౌన్‌షిప్‌లో బాగంగా 15,660 ఫ్లాట్స్‌ను నిర్మించారు. గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఉచితంగా అందిస్తున్న అతిపెద్ద హౌసింగ్ ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. కార్పొరేట్ స్థాయి అపార్ట్‌మెంట్ స్థాయిలో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 1474.75 కోట్లు ఖర్చు చేసింది. 117 బ్లాక్స్‌లో గృహాల నిర్మాణాలు చేపట్టారు. అవసరాన్ని బట్టి ప్రతి బ్లాక్ రెండు లేదా మూడు స్టేయిర్ కేస్ ను ఏర్పాటు చేశారు. స్టిల్ట్ పార్కింగ్ తో పాటు పెవ్ బ్లాక్, వాచ్ మెన్ గది ఏర్పాటు చేశారు. ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫిటింగ్, 8 మంది కెపాసిటీ గల ప్రతి బ్లాక్ కు రెండు చొప్పున 234 లిఫ్ట్ లను ఏర్పాటు చేశారు. లిఫ్ట్ , గృహాలకు నిరంతర విద్యుత్ కోసం పవర్ బ్యాక్ అప్ కోసం ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేశారు. ఇక ఈ టౌన్‌షిప్‌లో నివసించే వారి కోసం అనేక సదుపాయాలను అందించారు. 6 నుండి 36 మీటర్ల వెడల్పు గల 13.50 కిలోమీటర్ల రోడ్డు, భవిష్యత్తులో రోడ్డు కటింగ్ లేకుండా నాలా ఏర్పాటు. 21 వేల కే.ఎల్ సామర్థ్యం గల వాటర్ స్టోరేజ్ అండర్ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేశారు. అలాగే నిరంతరాయ విద్యుత్ కోసం 30 కేవిఎ నుంచి 400 కె.వి.ఎ వరకు 133 జనరేటర్ ఏర్పాటు చేశారు. మురుగు నీటిని బయటకు పంపించకుండా రీసైక్లింగ్ చేసి గార్డెనింగ్ పనులకు ఉపయోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. వర్షపు నీటిని వృథా కానివ్వకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సర్వాంగ అభిషేకం విశేష పూజలు



ఎర్రుపాలెం జూన్ 21 ప్రజా పాలన ప్రతినిది:తెలంగాణ రాష్ట్రం అవతరించి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుంటున్న తరుణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆధ్యాత్మిక దినోత్సవమును పురస్కరించుకొని ఎర్రుపాలెం మండలం,జమలాపురం గ్రామం నందుగల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవాలయ అలంకరణ, ఉప్పల శ్రీనివాస్ శర్మ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులచే, ఉదయం 5 గంటల నుండి స్వామివారికి సర్వాంగాభిషేకం, విశేష పూజలు, ఉదయం 8 గంటల నుండి వేద పారాయణం, తదుపరి ఉదయం 10 గంటలనుండి చండీ హోమం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదము, అన్న ప్రసాదము వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి , పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ , అర్చకులు,సిబ్బంది, జమలాపురం గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వినాయకుడు గుడిలో ప్రత్యేక పూజలు అన్నదానం



మధిర జూన్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక స్వామి గుడి నందు భక్తుల సహకారంతో ఈ రోజు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ రోజున మెయిన్ రోడ్ లో ఉన్న వినాయకుడి దేవాలయము నందు లక్ష్మి గణపతి హోమం మరియు పూజా కార్యక్రమాలు అలాగే దేవాలయానికి నూతనంగా బోరుకు మోటరు బిగించడం జరిగింది ఈ మోటారును అందించిన దాత పబ్బతి శ్రీనివాసరావు కుమారుడు పబ్బతి కృష్ణ వారి సహకారంతో ఈ రోజున జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చేతుల మీదుగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు , దేవాలయ పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు, వివిధ హోదాలలో కలిగిన టిఆర్ఎస్ నాయకులు బిక్కి ప్రసాద్, కనుమూరి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, అరిగే శ్రీనివాసరావు తదితర టిఆర్ఎస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం





ప్రజా పాలన ప్రతినిధి కొందుర్గులి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా "ఆధ్యాత్మిక దినోత్సవం" సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో దేవాలయ చైర్మన్ గోపాల్ దేవాలయ పూజారి రాజేశ్వర స్వామి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషితో ప్రార్థనా మందిరాల్లో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ. రాష్ట్రంలో ఉట్టిపడుతున్న ఆధ్మాత్మిక వైభవం, ప్రణాళికాబద్ధంగా ఆలయాల అభివృద్ధి. రాష్ట్ర పండుగగా బోనాల పండుగ, అధికారికంగా బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగ నిర్వహణ. కలలో ఊహించని విధంగా ఆ యాదాద్రి లక్ష్మీనరసింహుడి దివ్య ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్నిర్మించిన దివ్య క్షేత్రం యాదాద్రి ఆలయం అన్నారు ఇలాంటి పురాతన ఆలయాలను డెవలప్ చేయడం ద్వారా తెలంగాణ మొత్తం ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్ద పడుతుంది అదేవిధంగా పర్యాటనగరంగా కూడా ఎంతో ప్రసిద్ధికెక్కుతుందని అన్నారు ఇప్పటికే కెసిఆర్ సీఎం అయిన తర్వాత తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్డ్ మోడల్గా మారిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమేష్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీకి లక్ష రూపాయలు ఇవ్వాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గలీ దుర్గారావు**



బోనకల్ జూన్ 21 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బీసీలకు ప్రకంటిచిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు డిమాండ్ చేశారు.దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు కోసం వస్తున్న వారిని ఇబ్బంది పెట్టకుండా వెంటనే అందించాలని కోరారు. మీ సేవలో సర్వర్ ప్రాబ్లం ఉన్నందున ధ్రువపత్రాలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు.ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు సమయాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని తెలియజేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం ప్రారంభమైందని,రాబోయే ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత భట్టి విక్రమార్క టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## వినాయకుడు గుడిలో ప్రత్యేక పూజలు అన్నదానం



మధిర జూన్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక స్వామి గుడి నందు భక్తుల సహకారంతో ఈ రోజు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ రోజున మెయిన్ రోడ్ లో ఉన్న వినాయకుడి దేవాలయము నందు లక్ష్మి గణపతి హోమం మరియు పూజా కార్యక్రమాలు అలాగే దేవాలయానికి నూతనంగా బోరుకు మోటరు బిగించడం జరిగింది ఈ మోటారును అందించిన దాత పబ్బతి శ్రీనివాసరావు కుమారుడు పబ్బతి కృష్ణ వారి సహకారంతో ఈ రోజున జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చేతుల మీదుగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు , దేవాలయ పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు, వివిధ హోదాలలో కలిగిన టిఆర్ఎస్ నాయకులు బిక్కి ప్రసాద్, కనుమూరి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, అరిగే శ్రీనివాసరావు తదితర టిఆర్ఎస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి






చేవెళ్ల జూన్ 21, (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, ఎలాంటి గుర్తింపు లేకుండానే తరగతుల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ..... జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కుతూ ప్రభుత్వ అనుమతులు పొందకుండా చేవెళ్ల లో శ్రీ చైతన్య , వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ నడుస్తున్న స్థానిక ఎంఈఓ వాటి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నరని మండిపడ్డారు. పాఠశాల అనుమతులు లేకుండా ఎలా నడుపు తున్నారని, %ంటఱ% నాయకులుఅడగగా అండర్ ప్రాసెసింగ్ లో ఉన్నాయంటూ క్లాసులు నిర్వహించుకోవచ్చు అని మాట్లాడుతున్న పరిస్థితి ఉన్నది.విద్యా అధికారి ప్రయివేటు పాఠశాలలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న శైలి కనబడుతూన్నది. వెంటనే కందవాడ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమానికి వచ్చిన విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి గారికి జిల్లాలో వినతి అందించడం జరిగింది. ఈ జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చల విడిగా పుస్తకాల వ్యాపారిని కొనసాగిస్తున్నారు వాటిపై చర్యలు చేపట్టాలని చేవెళ్ల లో ప్రభుత్వ అనుమతి లేకుండా తరగతులు నిర్వస్తున్న శ్రీ చైతన్య, వివేకానంద స్కూల్స్ సీజు చేయాలని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో %ంటఱ% డివిజన్ అధ్యక్ష,కార్యదర్శి అరుణ్, శ్రీనివాస్ చేవెళ్ల మండల నాయకులు సాయి గణేష్,శ్రీకాంత్, శివ,రవికుమార్, వినోద్, విగ్నేస్, పండు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన జిల్లా సిపి విష్ణు వారియర్





మధిరరూరల్ జూన్ 21 ప్రజాపాలన ప్రతినిధిమధిర మండలం కాజీ పురం గ్రామంలో నూతన రూరల్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సీపీ విష్ణు వారియర్ మధిర ఖాజిపురం వద్ద పోల్టెక్నిక్ కాలేజీ ఎదురుగా నూతనం గా నిర్మించిన రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, సీపీ విష్ణు వారియర్ స్తానిక ప్రజాప్రతినిధులతో, వివిధ హోదాల్లో ఉన్న పోలీస్ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటి సి ఏ ఓ మురళి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న పోలీస్ అధికారులు ఎంపీపీ ఎం లలిత మున్సిపల్ చైర్మన్ మొండితోకలత ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## అంతర్జాతీయ యోగాలో పాల్గొన్న డైరెక్టర్ వై. రాధాకృష్ణ..




తల్లాడ (ఖమ్మం), జూన్ 21 (ప్రజా పాలన న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జె యస్ యస్ సెంటర్స్ ముస్తఫానగర్, దంసలాపురం, శ్రీనివాసనగర్, పినపాక, కల్లూరులలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారులతో యోగ నిర్వహించబడినది డైరెక్టర్ వై రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యాయమం కాదు అది తనువును మనస్సును ఆత్మను ఏకం చేసే సాధనం అన్నారు. యోగ చేయడం వలన ఆరోగ్య వంతమైన జీవితం గడపగలమని శరీర రుగ్మత లనుండి కాపాడుకోవచన్నారు.భారతదేశ ప్రజలందరూ యోగ చేయడం దినచర్యలో భాగంగా ఎంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జె యస్ యస్ స్టాఫ్, రిశోర్స్ పర్సన్స్ జాస్మిన్, రసూల్ బీ, కవిత, వైష్ణవి, అనిత, భవాని రత్నకుమారి, రజియా, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ప్రసిడెంట్స్ లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేసినందుకు డైరెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ సాధన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం..



తల్లాడ, జూన్ 21 (ప్రజాపాలన న్యూస్):సమాజంలో అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని తల్లాడ తహాశీల్దారు గంతా శ్రీలత, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, ఎంపీడీవో రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ సమీపంలో అంబేద్కర్ కమిటీ హాల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ కార్యాలయాలకు పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు అన్నదానాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామోదర్ ప్రసాద్ అన్నదాన కమిటీకి 10వేలు ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో ఉమా, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, అంబేద్కర్ సాధన కమిటీ ప్రతినిధులు మోదుగు ఆశీర్వాదం, మాజీ ఎంపీపీ కాంపల్లి రాము, బోనాసి శ్రీనివాసరావు, తెల్లూరి చిన్న యేసు, ఇస్నాపల్లి వెంకటేశ్వర్లు, గొర్ల వెంకటరత్నం, కోడూరు వీర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 22, జూన్ 2023

# విద్యలో నిశ్శబ్ద విప్లవం

“సర్కార్ బడి గింత మంచిగుంటదనుకోలేదు. మేం పిల్లలను సర్కారు బడికే పంపుతున్నం. మా బడి అందంగా, ముద్దుగా ఉన్నది. రోజూ మంచిగ అన్నం పెడుతున్నరు. పుస్తకాలు ఇచ్చింండ్రు, బట్టలు ఇచ్చింండ్రు, ఇంగ్లీషు మీడియంలో చెప్పుతున్నరు. నెలకోసారి మమ్మల్ని పిల్చి మా సార్లు, టీచరమ్మలు మా పిల్లల చదువు గురించి చెప్తున్నరు! కాయకష్టం చేసేటోళ్ళం. అప్పోసప్పో చేసి మా పిల్లలనైనా మంచిగ చదివించుకోవాలని వేలకు వేలు అప్పులు చేసేటోళ్లం. ఇప్పుడు మాకు ఆ బాధ లేదు. మన కేసీఆర్ సారు బళ్లను మంచిగ చేస్తున్నరని విన్నం. మా ఊరు బడిని చూస్తే మాకు నిజమని అర్థమైంది. అందుకే ప్రైవేటుకు మాన్పించినం. మా ఊరు బళ్లోనే మా పిల్లలను చేర్చినం. మాకు ఇప్పుడు నాలుగు పైసలు మిగులుతున్నయి!”ఈ మాటలు ఇవాళ ప్రభుత్వ బడికి పంపే పేద తల్లిదండ్రుల గుండె లోతుల్లోంచి వచ్చే మాటలు. ఇది కన్నులారా చూసే భాగ్యం ఈ విద్యాసంవత్సరం జూన్ 12వ తేదీన పాఠశాల ప్రారంభోత్సవం రోజున కలిగింది. భారత ప్రభుత్వం నుంచి కేంద్ర విద్యాశాఖలోని సంయుక్త కార్యదర్శి అమర్‌ప్రీత్ దుగ్గల్, ఉప కార్యదర్శి సుధా మీనన్ జూన్ 12వ తేదీన మన రాష్ట్రంలోని పాఠశాలల గురించి అధ్యయనం చేసేందుకు ఇక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలుతీరును క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించేందుకు విచ్చేసిన సందర్భంలో మహబూబ్‌నగర్ జిల్లా ‘హన్వాడ’ ప్రాథమిక పాఠశాల సందర్శనలో తల్లిదండ్రులు వారితో మాట్లాడిన మాటలు. వారితోపాటు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యాశాఖ అధికార బృందం ‘హన్వాడ’ గ్రామంలో తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. ‘బడి’ ఎలా ఉంది? పిల్లలు ఎలా చదువుతున్నారని చర్చించినప్పుడు చోటుచేసుకున్న చర్చల సారాంశం ఇది.వారందరూ తరగతి గది పరిశీలనలో భాగంగా ఉపాధ్యాయులతో ముచ్చటించిన మాటలు, ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు కూడా ఆనందాన్ని కలిగించినయి. జూన్ 12వ తేదీ పాఠశాల ప్రారంభం రోజునే బోధనాభ్యసన సామగ్రితో బోధించడం, పిల్లలకు కార్యకలాపాలు, ఆటపాటలతో చదువు చెప్పడం, ఆ పిల్లలంతా ధారాళంగా చదువడం నిజంగా అద్భుత దృశ్యమే! ‘సుధ’ టీచర్ 3వ తరగతిలో బోధిస్తున్నప్పుడు కనిపించిన దృశ్యం ఇది.సాధారణంగా ప్రభుత్వ బడి, ప్రభుత్వ ఉపాధ్యాయులు అనగానే చులకనగా భావించేవాళ్లు దీన్ని నమ్మకపోవచ్చు! కానీ, జరుగుతున్న వాస్తవం ఇదే. ‘సుధ’ టీచర్ మాట్లాడుతూ, ‘గత సంవత్సరం నుంచి నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమం వల్ల మేం ఫలితాలను చూడగలుగుతున్నాం! చాలా సంతృప్తిగా ఉంది, గర్వంగా కూడా ఉంది. మేం మా పిల్లల కోసం బోధనోపకరణాలను తయారుచేసుకొని బోధిస్తున్నాం. పుస్తకాలతో పాటు వీటిని ఉపయోగించడం వల్ల మా పిల్లలు అద్భుతంగా నేర్చుకుంటున్నారు. ప్రారంభంలో కొంచెం కష్టమనిపించింది. కానీ, ఇప్పుడు ఎంతో తృప్తిగా అనిపిస్తున్నది. ఆత్మవిశ్వాసంతో పనిచేయగలుగుతున్నాం’ అన్నారు. ‘సుధ’ లాంటి ఉపాధ్యాయుల మనోభావాలు నేడు ఏ పాఠశాలకు వెళ్లినా కనిపిస్తున్నాయి.దీనికి కారణం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత తొమ్మిదేండ్ల కాలంలో పాఠశాల విద్యాశాఖలో చోటుచేసుకున్న సంస్కరణలు, పథకాలు, కార్యక్రమాల ప్రభావం అని చెప్పకతప్పదు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని కనిష్ఠ స్థాయికి పడిపోయిన విద్యా ప్రమాణాలను మూలాలతో ప్రారంభించి అభ్యసన ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు బోధిస్తుండటానికి మన రాష్ట్రంలో నిర్వహిస్తున్న గుణాత్మక కార్యక్రమాలే కారణం. ‘ఆంగ్ల మాధ్యమం, ద్విభాషా వాచకాలు, డిజిటల్ వనరులు, పరీక్షల సంస్కరణలు, ఉపాధ్యాయులకు సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతికత వినియోగం, ఆధునీకరించిన వాచకాలు ఇందుకు మూలస్తంభాలుగా నిలిచాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రైవేటీకరణ వేగంగా విస్తరిస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వం పాఠశాలల ఉనికిని కాపాడటానికి, వాటికి పునరుజ్జీవనం కలిగించడానికి ఇవి తోడ్పతున్నాయి. ఒకవైపు గుణాత్మక కార్యక్రమాలతో ముందంజలో వెళ్తుంటే, మరోవైపు ప్రభుత్వ విద్యా వ్యవస్థను, ప్రధానంగా పాఠశాల విద్యావ్యవస్థను పటిష్ఠపరచడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి అమలుపరుస్తున్న ‘మన ఊరు – మన బడి/ మన బస్తీ–మన బడి’ కార్యక్రమం ఉమ్మడి పాలనలో చితికిపోయి వెలవెలబోయిన ప్రభుత్వ బడిని సమూలంగా మార్చడానికి తోడ్పడుతున్నది. నేడు ఈ కార్యక్రమం వల్ల మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు, డిజిటల్ వనరులతో 21వ శతాబ్దపు నైపుణ్యాలను మన పిల్లలకు అందించేలా సర్కారు బడి సిద్ధమైంది. పేద బడుగు వర్గాల పిల్లలు కూడా ఆత్మవిశ్వాసంతో సర్కారు బడుల్లో నేర్చుకోవడానికి ఆంగ్ల మాధ్యమం తోడ్పడుతున్నది. ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నప్పటికీ తెలంగాణలోని పిల్లలందరు తెలుగు భాషను తప్పనిసరిగా నేర్చుకునేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా పిలుపునిచ్చి చట్టాన్ని రూపొందింపజేయడం అభినందనీయం.విద్యాశాఖలోని అన్ని వివరాలను సాంకేతికత ద్వారా సేకరించి సుపరిపాలనకు బాటలు వేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ కవులు, కళాకారులు, సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం గురించి విద్యార్థులందరు తెలుసుకొని స్ఫూర్తి పొందేలా వాచకాలను ఆధునీకరించారు. వీటి రూపకల్పనా సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం వారికి విద్య పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. బాలికల సాధికారత కోసం నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలిచి ఆదర్శవంతంగా ముందుకువెళ్తున్నాయి. మిగతా రాష్ట్రాల్లో 10వ తరగతి వరకు విద్యనందిస్తుంటే మన రాష్ట్రంలో ఇంటర్ వరకు విస్తరించి వారి భవితకు బాటలు వేశారు. మన గురుకులాలు నాణ్యతకు మారుపేరుగా నిలిచి అందరి దృష్టిని ఆకర్శిస్తున్నాయి. ఇలా రాష్ట్ర ఆవిర్భావం నాటి పరిస్థితితో పోలిస్తే పిల్లల నమోదు, పాఠశాలలు అందుబాటులోకి రావడం, వసతి సౌకర్యాలు మెరుగుపడటం, పాలనా సంస్కరణలు, నాణ్యమైన విద్యను అందించటం వంటి విషయాలలో ఒక నిశ్శబ్ద విప్లవం చోటుచేసుకున్నది. నేడు విద్యాశాఖలో ఉన్న ప్రతి ఒక్కరు సగర్వంగా ఆనందించే స్థాయికి చేరుకున్నామని చెప్పుకోవచ్చు.ఈ విద్యాసంవత్సరం నుంచి బడి పిల్లలకు ఇచ్చే రాగిజావా, వర్క్‌బుక్‌లు, నోట్‌బుక్‌లు, ఉపాధ్యాయులకు ఇచ్చే బోధనా ప్రణాళికలు, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి మరిన్ని మెరుగైన ఫలితాలకు దోహదపడుతాయని చెప్పవచ్చు. గత సంవత్సరం నుంచి ప్రాథమిక స్థాయిలో నిర్వహిస్తున్న ‘తొలిమెట్టు’ కార్యక్రమంలాగానే ఈ విద్యా సంవత్సరం నుంచి 6 నుంచి 9వ తరగతి వరకు నిర్వహించనున్న అభ్యసనాభివృద్ధి కార్యక్రమం, పదవ తరగతి పిల్లల కోసం అమలుచేస్తున్న సూక్ష్మస్థాయి కార్యాచరణ ప్రణాళిక ఉన్నత పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి తోడ్పడుతున్నాయి. పిల్లల్లో పఠన సంస్కృతిని పెంపొందింపజేయడానికి బలోపేతమవుతున్న పాఠశాల గ్రంథాలయాలు, రీడింగ్ కార్నర్లు, పఠణోత్సవం కార్యక్రమం, సైన్స్ హ్యాకథాన్ వంటివి తెలంగాణలోని పాఠశాల విద్యాశాఖను అగ్రపథంలో నిలుపుతుందని ఆశించవచ్చు.

# యువత నైపుణ్య కొరతకు కారకులెవరు ?



కొద్దిమందికి మాత్రం అత్యంత ఆధునిక విద్య, కోట్లాది మందికి ప్రాచీనకాలం నాటి వర్ణ వ్యవస్థను బలపరచే అశాస్త్రీయ విద్యను అందించాలని బిజెపి నేతలు భావిస్తున్నారు. ఆటోమేషన్ వంటి అనేక నూతన శాస్త్రీయ పరిశోధనలు ప్రపంచాన్ని అబ్బుర పరుస్తుంటే...జ్యోతిష్యం, భూతవైద్యం అంటూ కొన్ని శతాబ్దాల నాటి విద్యా విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. యువ శ్రామికశక్తిలో 70 శాతం గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్నారు. వీరికి వృత్తిశిక్షణ, ఐటిఐ, పాలిటెక్నిక్ లాంటివి అందుబాటులో వుంచి నైపుణ్యాన్ని పెంచాలి. స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, గ్లోబల్ విద్య అంటూ చేస్తున్న ఉత్తుత్తి ప్రచారం ఎన్నికల్లో కొద్దికాలం ఓట్లు రాల్చవచ్చునేమో కాని యువత భవితకు ఏ మాత్రం ఉపయోగపడదు. రాజ్యాంగం హామీ ఇచ్చిన శాస్త్రీయమైన, నైపుణ్యవంతమైన విద్యా విధానం అందరికీ కావాలి. మన దేశంలో 2030 నాటికి సుమారు 2 కోట్ల 90 లక్షల మంది యువత సరైన నైపుణ్యం లేక ఉపాధికి దూరమవుతారని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) తాజా నివేదిక పేర్కొంది. ప్రపంచ జనాభాలో భారత దేశానిది అగ్రస్థానం. కేవలం సంఖ్యలోనే కాదు, యువశక్తిలో కూడా భారత దేశానిదే ప్రథమ స్థానం. దేశ జనాభాలో 45 శాతం ప్రజలు 25 సంవత్సరాల లోపు వారే. 2025 నాటికి మన దేశ సగటు మధ్యస్థ వయసు 31 సంవత్సరాలుగా వుంటుందని అంచనా. ప్రపంచ ప్రధాన ఆర్థిక వ్యవస్థలు కలిగిన ఐదు దేశాలతో పోలిస్తే అత్యంత యువశక్తి కలిగిన దేశంగా మన దేశం వుంటుంది. అయితే ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. మరోవైపు దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోతున్నది. 2023 మార్చి లెక్కల ప్రకారం దేశంలో గత 45 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగ రేటు 7.76 శాతంగా వుంది. ఇది పట్టణాల్లో 8.3, గ్రామాల్లో 7.3 శాతం. చదువుకున్న వారి సంఖ్య పెరగడం వల్ల ఏర్పడిన నిరుద్యోగం కాదు. మన చదువులు సరైన నైపుణ్యత నేర్పకపోవడం వల్ల, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల పెరుగుతున్న నిరుద్యోగం. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందివ్వకపోతే యువత శక్తి నిర్వీర్యం అవుతుంది. మతతత్వ, విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పదునైన ఆయుధంగా మారుతుంది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన అనేక నినాదాల్లో ‘నైపుణ్య భారతం’ ఒకటి. 2022 నాటికి 40 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చే లక్ష్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం స్కిల్ ఇండియా మిషన్ ఏర్పాటు చేసింది. ప్రారంభించిన నాడు చేసిన హంగామా తప్ప ఆచరణలో ఏ ప్రయోజనం జరగలేదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా నైపుణ్యం కోసం గ్లోబల్ విద్య అందిస్తామని ఇటీవలే నిపుణుల కమిటీ వేశారు. ఈ కమిటి నెల రోజుల లోపే నివేదిక ఇవ్వాలని గడువు నిర్ణయించారు. యువతలో నైపుణ్యాన్ని పెంచాలనే చిత్తశుద్ధి కంటే ఎన్నికల్లో యువత ఓట్లు కొల్లగొట్టడానికి, దేశీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీల్లో పని చేయడానికి అవసరమైన కొద్దిమంది నిపుణులను తయారు చేయడానికి పాలకులు అనేక ఆకర్షణీయమైన పథకాలు ప్రకటిస్తున్నారు.

**యువ భారతం**

జనాభాలో చైనాను అధిగమించి అత్యధిక జనాభా వున్న దేశంగా అగ్రస్థానం పొందాము. దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామని బిజెపి నేతలు ఊదరగొడుతుంటే ఈ రంగంలోనైనా అగ్రస్థానం లోకి వచ్చాములే అని నెటిజన్‌లు ఎత్తిపొడుస్తున్నారు. వాస్తవానికి ప్రపంచంలో అత్యధిక యువశక్తి వున్న దేశం మనదే. మొత్తం జనాభాలో 65 శాతం 28 సంవత్సరాల లోపు వుండగా, అందులో 25 సంవత్సరాల లోపు వున్నవారు 45 శాతం మంది వున్నారు. 2050 నాటికి కూడా మన దేశ మధ్యస్త సగటు వయసు 38 సంవత్సరాలు మాత్రమే. అప్పటికి అమెరికా సగటు మధ్య వయసు 40 నుండి 42 సంవత్సరాలు, చైనా 39 నుండి 44 సంవత్సరాలుగా వుంటుంది. రాబోయే 15–20 సంవత్సరాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక యువ కార్మికశక్తి నాలుగు శాతం తగ్గుతుండగా, మన దేశంలో 32 శాతం పెరిగి, ప్రతి సంవత్సరం కొత్తగా ఒకటిన్నర కోటి మంది లేబర్ మార్కెట్‌లో పని చేయడానికి సిద్ధమవుతున్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సహజ వనరులతో పాటు మానవ వనరులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. మన దేశంలో సహజ వనరులు, సమశీతోష్ణ వాతావరణం, అన్నిటికంటే ముఖ్యంగా అతి పెద్ద సంఖ్యలో యువశక్తి వుండడం ప్రపంచ ఆర్థికశక్తిగా ఎదగడానికి గొప్ప అవకాశం. వీరికి సరైన విద్య, శిక్షణ కల్పించి నైపుణ్యాన్ని పెంచితే దేశం అభివృద్ధి చెందుతుంది. తమ భవిష్యత్తుకు భరోసా కావాలని యువత కోరుకుంటున్నారు. అందుకే ఎన్నికల్లో ఎక్కువ మంది యువతీ యువకులు ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. 2014లో బిజెపి అధికారంలోకి రావడంలో మొదటిసారి ఓటు హక్కు పొందిన యువతలో 87 శాతం మంది ఆ పార్టీకి ఓటు వేశారు. వివిధ రాష్ట్రాల్లో బిజెపి సాధించిన ఎన్నికల విజయాల్లో యువత ఓటింగ్ కీలకమైంది. మన రాష్ట్రంలో గత ఎన్నికల్లో మొదటిసారి ఓటు పొందిన యువకులు అత్యధికం వైసిపికి వేశారు. అధికారంలోకి రావాలనుకుంటున్న తెలుగుదేశం పార్టీ యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నది. ఎన్నికలు దగ్గరకు వచ్చేకొద్ది దేశంలో, రాష్ట్రంలో యువతకు అనేక హామీలు వరదల్లా చుట్టుముట్టనున్నాయి. పాలక పార్టీలకు ఓట్లు, సీట్లు తప్ప యువశక్తికి అవసరమైన నైపుణ్యాన్ని అందించాలనే ప్రయత్నం మాత్రం చాలా స్వల్పం.

**నైపుణ్య కొరతలో యవశక్తి**

పనుల కోసం రాష్ట్రాలు దాటి వలసలు వెళ్తున్న యువకుల్లో అత్యధికమంది ఇంటర్, డిగ్రీ చదివినవారు లేదా ఆ స్థాయి చదువులు మధ్యస్తంగా ఆపేసినవారు. భవన నిర్మాణ కార్మికులుగా మహా నగరాలకు పెద్ద ఎత్తున వలసలు పోతున్నారు. ఈ యువ కార్మికులు ఎంతటి దుర్భర పరిస్థితుల్లో వున్నారో తెలుసుకోవడానికి భువనేశ్వర్ నుండి యశ్వంత్‌పూర్ వెళ్లేట ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, హౌరా నుండి గోవా %ఎ%టళ్లే వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ రైళ్లను చూస్తే అర్థమవుతుంది. రిజర్వేషన్ కోచ్‌లలో సైతం కిక్కిరిసి, అలసిపోయి, రెండు మూడు రోజులుగా స్నానాలు చేసే అవకాశం లేని ఆ యువతీ యువకులంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన అక్షరాస్యులు. వీరిలో అత్యధికులు స్వంత భూములు లేనివారు, సామాజికంగా అట్టడుగు వర్గాలకు చెందినవారు. కాంట్రాక్టర్ల మోసాలు, యజమానుల వేధింపులు, మహిళలకు జరుగుతున్న అవమానాలు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయులు. స్వంత అనుభవంతో భవన నిర్మాణ పనులు నేర్చుకొని అద్భుతమైన ప్రతిభతో సుందర భవనాలను నిర్మిస్తున్న కార్మికులు వీరు. వీరికి నైపుణ్య శిక్షణ ఇచ్చి వృత్తి అవకాశాలు కల్పించాలనే స్పృహ పాలకులకు ఏ మాత్రం లేకపోగా, నైపుణ్యం లేని కార్మికుల పేరుతో మరింతగా దోచుకోవడానికి సంపన్నులకు పాలక పార్టీలు తోడ్పడుతున్నాయి. డిగ్రీ, పీజీలు చేసిన వారిలో సగం మందికి నైపుణ్యత లేదని అందువల్ల ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అనేక గణాంకాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఇటీవల ప్రకటించిన నివేదిక సారాంశం కూడా ఇదే. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ 2021 నివేదిక ప్రకారం విద్యావంతుల్లో ఉద్యోగార్హత కలిగినవారు కేవలం 50 శాతం లోపు మాత్రమే వున్నారు. బి.టెక్ 47 శాతం, 47 ఎం.బి.ఏ, 43 బి.ఏ, 40 శాతం బి.కాం, 30 శాతం బి.ఎస్సీ విద్యార్థులకు మాత్రమే ఉద్యోగ నైపుణ్యత ఉన్నట్లు తెలిపింది. బి.ఫార్మసీ చదివిన వారిలో నిరుద్యోగం 67 శాతంగా వుంది. ఐటిఐ లలో చదువుకున్న వారిలో 75 శాతం మందికి ఉపాధి నైపుణ్యాలు లేవని ఇండియా స్కిల్ రిపోర్టు పేర్కొంది. 1951 నాటికి మన దేశ అక్షరాస్యత కేవలం 16.7 శాతం. 72 సంవత్సరాల స్వదేశీ పాలన తర్వాత నూటికి 64 శాతం మందికి ఎంతో కొంత చదువు దక్కింది. అయితే డిగ్రీలు చదివిన విద్యావంతుల్లోనే సగం మందికి సరైన నైపుణ్యత లేకపోతే అంతకంటే దిగువ చదువుల నాణ్యత ఏమిటి? నైపుణ్యాన్ని అందించలేని చదువులతో ఆధునిక ప్రపంచంతో ఎలా పోటీ పడగలం? ఇంటర్, డిగ్రీ స్థాయిలలో మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నప్పటికి ఎందుకని ఉద్యోగ నైపుణ్యత సాధించలేకపోతున్నారు ?

**అధ్యాపకుల కొరత**

ప్రభుత్వాల విధానాలు, ప్రచార హోరు, మధ్యతరగతి ఆశల మధ్య దేశవ్యాప్తంగా విద్యా ప్రైవేటీకరణ వేగంగా విస్తరిస్తున్నది. అయితే ఇక్కడ చదువులు నేర్పుతున్న అధ్యాపకుల్లో ఎంతమంది అర్హత కలిగిన వారు వున్నారనేది ప్రశ్నార్థకం. 2021 ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని యునెస్కో భారతదేశ విద్యపై ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రైవేట్ విద్యాలయాల్లో అర్హత లేని అధ్యాపకులు నర్సరీ స్థాయిలో 51 శాతం, ప్రాథమిక స్థాయిలో 41 శాతం, ప్రాథమికోన్నత స్థాయిలో 55, సెంకడరీ స్థాయిలో 52, ఉన్నత విద్యలో 61 శాతం మంది వున్నారు. విద్యా పునాది నుండే అధ్యాపకుల పరిస్థితి ఇలా వుంటే నాణ్యమైన విద్య ఎలా వస్తుంది? నైపుణ్యత ఎక్కడి నుండి అందుతుంది? ఉన్నత విద్యా కేంద్రాలైన యూనివర్శిటీలలో ప్రొఫెసర్ల కొరత చాలా తీవ్రంగా వుంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో వున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 59 శాతం ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా వున్నట్లు సమాచార హక్కు చట్టం ద్వారా ఎస్.ఎఫ్.ఐ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ఇది. కొత్తగా ప్రారంభించిన కేంద్రీయ విశ్వవిద్యాలయాల పరిస్థితి అతిథి అధ్యాపకులు, అద్దె భవనాలుగా వుంది. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన విద్యా కేంద్రాలుగా భావిస్తున్న ఐఐటి లలో కూడా సిబ్బంది కొరత వుంది. 23 ఐఐటి లలో మంజూరైన పోస్టులు 10,881 కాగా... 4,370 పోస్టులు భర్తీ చేయాల్సి వుందని పార్లమెంట్‌కు ఈ ప్రభుత్వం తెలిపింది. ఉన్నత విద్యారంగం ఇంత అధ్వాన్నంగా వుంది కాబట్టే విశ్వవిద్యాలయాల అంతర్జాతీయ ర్యాంకుల స్థానాల్లో దేశీయ విశ్వవిద్యాలయాలు పదిలో ఒకటి కాదు, వందలో ఒకటి కూడా వుండడంలేదు. రాజకీయ ప్రచారం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఇది పరిష్కారం కాదు. మన యువత నైపుణ్య కొరతకుగల కారణాలను నిష్పక్షపాతంగా పరిశీలించి శాస్త్రీయ పరిష్కార చర్యలు తీసుకోవాలి. అప్పుడే మన దేశం రానున్న కొన్ని దశాబ్దాల్లోనైనా ప్రపంచ అగ్ర దేశాలతో పోటీ పడగలదు.

**కేంద్ర ప్రభుత్వ తిరోగామి విధానాలు**

ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్యాలయాల వరకు సరిపడ అధ్యాపకులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, మౌలిక సౌకర్యాలు అందుబాటులో లేకపోతే యువతకు నిపుణత ఎలా అందుతుంది? విద్యారంగాన్ని మెరుగుపరచి నైపుణ్యాన్ని పెంచడం కంటే కేంద్రీయ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేయడం, పోలీసులు, గూండాల ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల మీద దాడులు చేయించడం, మైనారిటీ అమ్మాయిలు ధరించే హిజాబ్ లాంటివి వివాదం చేయడం, వైస్ ఛాన్సలర్ల ద్వారా నిర్బంధ విధానాలు అమలు చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు పాఠ్యాంశాలను బిజెపి మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అనుగుణంగా మారుస్తున్నారు. కొద్దిమందికి మాత్రం అత్యంత ఆధునిక విద్య, కోట్లాది మందికి ప్రాచీనకాలం నాటి వర్ణ వ్యవస్థను బలపరచే అశాస్త్రీయ విద్యను అందించాలని బిజెపి నేతలు భావిస్తున్నారు. ఆటోమేషన్ వంటి అనేక నూతన శాస్త్రీయ పరిశోధనలు ప్రపంచాన్ని అబ్బుర పరుస్తుంటే... జ్యోతిష్యం, భూతవైద్యం అంటూ కొన్ని శతాబ్దాల నాటి విద్యా విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. యువ శ్రామికశక్తిలో 70శాతం గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్నారు. వీరికి వృత్తిశిక్షణ, ఐటిఐ, పాలిటెక్నిక్ లాంటివి అందుబాటులో వుంచి నైపుణ్యాన్ని పెంచాలి. స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, గ్లోబల్ విద్య అంటూ చేస్తున్న ఉత్తుత్తి ప్రచారం ఎన్నికల్లో కొద్దికాలం ఓట్లు రాల్చవచ్చునేమో కాని యువత భవితకు ఏ మాత్రం ఉపయోగపడదు. రాజ్యాంగం హామీ ఇచ్చిన శాస్త్రీయమైన, నైపుణ్యవంతమైన విద్యా విధానం అందరికీ కావాలి.

## ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు




వేడివల్లి, జూన్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాలు, చర్చి, మసీదులలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రామంతాపూర్లోని శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం, గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీవాణి వెంకటరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉత్సవాల ఇంచార్జ్, ఉప్పల్ డీసీ అరుణకుమారి,ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రమాదేవి,ఆలయ చైర్మన్ కోట్ల నర్సింహారెడ్డి, ఈవో సత్యచంద్రారెడ్డి, ప్రధాన అర్చకులు తిరుపతి చార్యులు, శేషాచార్యులు, సీతారాముల చార్యులు, జగన్, శంకర్, భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు గరికే సుధాకర్, జెసిబి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



చేవెళ్ల, జూన్ 21,(ప్రజాపాలన): రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం చేవెళ్ల పట్టణంలోని కొనగట్టు క్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ధూప దీప నైవేద్య అర్చక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జే.ఎం. సురేష్ కుమార్ గురు స్వామి మామిడి తోరణాలు, పూలు, విద్యుత్తు దీపాలతో ఆలయాలను అలంకరించడంతోపాటు అభిషేకాలు, హెూమాలు, కుంకుమార్చనలు సామూహిక పారాయణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ఆధ్యాత్మిక చింతన ఉన్న వ్యక్తిగా సీఎం కేసీఆర్ యాదాద్రిని తెలంగాణ తిరుపతిగా తీర్చిద్దారని, అనేక ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ధూప దీప నైవేద్య అర్చకుల వేతనాలను రూ.6,000 నుంచి రూ.10,000 లకు పెంచడంతోపాటు ఈ పథకాన్ని మరో 2,047 ఆలయాలకు విస్తరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేసి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

శంకరపట్నం జూన్ 21 ప్రజాపాలన రిపోర్టర్:మానకొండూర్



నియోజకవర్గం శంకరపట్నం మండలం ధర్మారం గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీకి ఝలక్ ఇచ్చారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు బుధవారము ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సమక్షంలో బీ.ఆర్.ఎస్. పార్టీలో చేరగా, రసమయి యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఈనెల 14న ధర్మారం గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపనకు ముఖ్యఅతిథిగా హాజరైన రసమయికి గ్రామ సమస్యలు విన్నవించేందుకు వాహనం వద్దకు వెళ్ళడం జరిగిందని, కొంతమంది స్వార్ధ రాజకీయాల కోసం రసమయికి నిరసన సెగ అంటూ మీడియాకు తప్పుడు సమాచారం అందించారని తెలిపారు. నాటి ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి నేటి బీ.ఆర్.ఎస్ పార్టీకి సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్మారం గ్రామంలో ఒక్కరిద్దరి రాజకీయ లబ్ధి కోసం తమను పావులుగా వాడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ..ఎప్పటికి సైతం మేమంతా రసమయి వెంటే ఉంటూ రానున్న ఎన్నికల్లో అయన గెలుపులో భాగస్వాములం అవుతామని దేవునూరి సురేందర్, ఎల్కపల్లి కళ్యాణ్, తాళ్లపల్లి కిరణ్, దేవునూరి అనిల్, స్పష్టం చేశారు.

## బావిలో పడి వృద్ధురాలికి తీవ్ర గాయాలు



శంకరపట్నం జూన్ 21 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ఎర్రడపల్లి గ్రామానికి చెందిన నగునూరి లక్ష్మీ అనే వృద్ధురాలు బుధవారము చేద బావిలో పడి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈ ఘటనలో వృద్ధురాలికి ఎడమ కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలట్ ఖలీల్ లు సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలిని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ ఆస్పత్రికి తరలించారు. వృద్ధురాలు ఇదివరకే క్యాన్సర్ బాధితురాలు కాగా చికిత్స తీసుకుంటుందని సమాచారం.

## ఆలేరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం







యాదాద్రి భువనగిరి జిల్లా 21 జూన్ ప్రజాపాలన:ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ ఆద్వర్యంలో బుధవారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆలేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి.అధికారి వెంకటేష్ మాట్లాడుతూ...భారతదేశ ప్రజలకు వారసత్వ సంపదగా లభించిన గొప్ప మార్గం యోగ అని అన్నారు. ఇది ఎంతో ప్రాచీన కాలపు పద్దతి అయినప్పటికీ గత రెండు మూడు దశాబ్దాల కాలం నుండి ఆరోగ్య స్పృహ పరంగా ప్రతి ఒక ఆరోగ్య నిపుణుడు యోగ ను రిఫర్ చేస్తున్నారని అన్నారు.శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృఢంగా మార్చే యోగ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని అన్నారు.మనిషి శరీరం చేయగలిగే అత్యుత్తమ వ్యాయామాల్లో యోగా ప్రథమ స్థానం లో ఉంటుందన్నారు. అంతే కాకుండా, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణకు నోచుకుందన్నారు. ఏ వ్యాయామంతో పోల్చి చూసినప్పటికీ యోగాలో ఉన్న విశిష్టతలు యోగ చాలా ప్రత్యేకంగా నిలబడుతుందని చెప్పారు. యోగ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది మరియు నరాల లోపల ఏదైనా అడ్డుపడితే వాటిని తొలగిస్తుందని చూపారు. రోజు క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా వృద్యాప్యంలో వచ్చే బోలు ఎముకల వ్యాధి మరియు కీళ్ల నొప్పులకు దూరంగా ఉంచుతుంది.క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా శరీరం అంతటా కూడా రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. ప్రాణవాయువు కలిగిన రక్తం శరీరంలో అన్ని అవయవాలకు బాగా సరఫరా అవుతుంది. రక్తపోటు అనేది తగ్గుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్. సి. సి కాడెట్ల తో యోగాసనాలు, ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎస్. నారాయణ, ట్రైనర్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు శ్యామా సుందరి, సాంబశివ, మంద సోమరాజు, హరనాథ్ రెడ్డి, ఖాజా అలి, సత్యనారాయణ, రవి, లక్మమ్మ, స్వర్ణలత, కవిత, మేరీ స్వరూపారాణి, వేణు,మీరా, తిరుపతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, జూన్ 21, ప్రజాపాలన: ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతి వేడుకలను తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం రోజు పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించడంలో తెలంగాణ బీసీ జాగృతి పాత్ర ముందంజలో ఉంటుందని రాష్ట్రంలో దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సరైన న్యాయం జరగడం లేదు రాష్ట్రంలో దేశంలో బీసీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే ఆయన ఆత్మ శాంతి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ జాగృతి జిల్లా నాయకులు మంచర్ల సదానందం పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోట్టాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు కోశాధికారి సల్ల విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు చింతల మల్లేష్ బియ్యాల సత్తయ్య పెద్దపల్లి సూరన్న బిట్రగుంట రాంబాబు హిమ్మత్ సింగ్ పట్టణ కార్యదర్శి వెన్నంపల్లి రవీందర్ జక్కం రవీందర్ సహాయ కార్యదర్శి ఎంబడి కిషన్ నులికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం: చెన్నయ్య




హైదరాబాద్ 21 జూన్ ప్రజాపాలన:ఒక శవాన్ని కూడా కాల్చని చుక్కపల్లి సురేష్ కు స్మశానం ఎందుకు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య మాట్లాడుతూ.... తరతరాలుగా స్మశానాలనే నమ్ముకుని వందల ఏండ్ల నుండి బ్యాగరులు బతుకుతున్నారు. ఇది వాల్లకు జీవనాధారం. కుల వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్న మాల బ్యాగరులను ఈ ప్రభుత్వం రోడ్డున పడేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ చర్యను అడ్డుకోవడానికి దళిత బహుజన ప్రజాస్వామిక వాదులంతా మాల బ్యాగరులకు అండగా నిలవాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య కోరారు. ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూరుగుల వెంకటేశ్వర్లు, కడారం వినయ్ కుమార్, మన్నే శ్రీధర్ రావు, కే. ఇందిరా లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఖర్చుతో అభివృద్ధి చేసిన స్మశానాలను ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ప్రైవేట్ బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టి మాల బ్యాగరుల పొట్ట కొడుతున్నారని అన్నారు. వారి కుల వృత్తిని వారి జీవితాలను చిద్రం చేస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మహాప్రస్థానం పేరుతో అభివృద్ధి చేసిన స్మశాన వాటికలను అభివృద్ధి పేరుతో ఆక్రమించే సుక్క పల్లి సురేష్ ఇప్పటివరకు ఒక శవాన్ని అయిన దహనం చేశారా అని ఒక శవాన్ని కూడా కాల్చలేని నీకు స్మశానం ఎందుకని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర లో వనరులన్నీ అయిపోయినట్లు అప్పుడే స్మశానాలపై డేగల్లా వాలుతున్నారని ప్రజాసంఘాల జేఏసీ నేతలు ధ్వజమెత్తారు. బేగంపేట స్మశాన వాటికలో బ్యాగరి కుటుంబాలు ఆత్మహత్యాయత్నానికి పూనుకునేలా వ్యవహరించిన జిహెచ్ఎంసి కమిషనర్ బి.శ్రీనివాస్ రెడ్డి తీరును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. న్యాయం కోసం జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయిస్తామని తెలిపారు. ప్రభుత్వం భవిష్యత్తులో బ్యాగరుల పట్ల ఇదే విధానం కొనసాగిస్తే స్మశాన బందుకు వెనుకాడేది లేదని బేగరి సంఘ నేతలు పేర్కొన్నారు. త్వరలో సక్కుపల్లి సురేష్ కార్యాలయాన్ని వంద లాదిమంది కాటికాపరులతో బ్యాగరులు ముట్టడిస్తామని నేతలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్లు గోపోజి రమేష్, పేరోజీ మహేశ్వర్,కావలి అనంత రాములు,పుణ్య భాను ప్రకాష్,కన్వీనర్లు గాజుల నాగరాజు, భైండ్ల శ్రీనివాస్, మద్దెల వెంకటేష్, బి ప్రమోద్ కుమార్, బ్యాగరి సంగం రాష్ట్ర నాయకులు దాసరి సత్యనారాయణ,పెగు డ రమేష్, బ్యాగరి సంగం జనరల్ సెక్రటరీ టి పద్మాకర్,రాకేష్, కమలాకర్, రామాంజనేయులు,స్వప్న లక్ష్మి,కళ్యాణి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ నాయకుడి పై చర్యలు తీసుకోవాలి: కాంగ్రెస్ మహిళా నేతల డిమాండ్



మంచిర్యాల టౌన్, జూన్ 21, ప్రజాపాలన : బిఆర్ఎస్ పట్టణ నాయకుడి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మహిళా నేతలు బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జెల హేమలత మాట్లాడుతూ మంచిర్యాల పట్టణానికి చెందిన ఓ మహిళ తన భర్త తనను కాపురానికి తీసుకెళ్లకుండా తనపై దాడులకు పాల్పడుతున్నందున కాపురాన్ని చక్కదిద్దుకునేందుకు ఇంటి సమీపంలో ఉండే పరిచయస్తుడైన బిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు బింగి ప్రవీణ్ సహాయం కోరితే అదే అవకాశంగా తీసుకొని సదరు మహిళ కు అర్ధరాత్రి తెల్లవారుజామున ఫోన్లు చేయడం మెసేజ్ పంపడం చేస్తూ వేధించడం సరికాదని అన్నారు. బింగి ప్రవీణ్ వేధింపులు భరించలేక పోలీస్ స్టేషన్ కు వెళ్లి భర్త అత్తమామలపై ఒక ఫిర్యాదు బింగి ప్రవీణ్ పై మరో ఫిర్యాదు చేస్తే పోలీసులకు బింగి ప్రవీణ్ చేసిన వాట్సాప్ మెసేజ్ లు ఫోన్ కాల్స్ చూపించినా కూడా పోలీసులు కేవలం తన భర్త అత్తమామలపై ఇచ్చిన ఫిర్యాదు పై మాత్రమే దర్యాప్తు చేయడం సిగ్గు చేటు అని అన్నారు. బి ఆర్ ఎస్ నేత బింగి ప్రవీణ్ పై ఇచ్చిన ఫిర్యాదును ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దివాకర్ రావు ఆయన తనయుడు విజిత్ రావు గుండాలను రౌడీలను తన అనుచరులుగా పెట్టుకొని వారికి పదవులు కట్టబెట్టి పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జిల్లాలో బిఆర్ఎస్ నాయకుల వేధింపుల వల్ల మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తాం అని అన్నారు. టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్ష పదవి నుండి అతనిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బింగి ప్రవీణ్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఆలోచనతో ప్రశాంత మైన జీవితం: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 21, ప్రజాపాలన : ఆధ్యాత్మిక ఆలోచనలతో నిర్మలనమైన, ప్రశాంతమైన జీవనాన్ని గడపవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బుధవారం రోజున ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంలో గల శ్రీ సత్యనారాయణ స్వామిని సతీసమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్యాత్మికకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలోని ఆలయాలకు పునఃవైభవం తీసుకొచ్చిందని, ఆలయాల నిర్వహణకు, అర్చకుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత బోనాలు పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, ఆలయ సేవల కోసం ఆన్లైన్ బుకింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు సర్వమతాలతో ప్రత్యేక పూజలు, ప్రార్థనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి, విద్య, సామాజిక, ఆర్థిక ప్రగతికి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, అన్ని మతాల సంప్రదాయాలు, విశ్వాసాలను గౌరవించడం జరుగుతుందని తెలిపారు. క్రిస్టమస్, రంజాన్ పండుగలను అధికారికంగా నిర్వహించడంతో పాటు దుస్తులు, కానుకలను అందించడం జరుగుతుందని తెలిపారు. క్రైస్తవ, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ పథకాల ద్వారా రాయితీ అవకాశం కల్పిస్తూ ఉపాధి కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 2 మసీదులు, 2 రెండు చర్చిలలో సామూహిక ప్రార్ధనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి తహశిల్దార్ హన్మంతరావు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటనకు కాంగ్రెస్ నాయకుడి ముందస్తు అరెస్ట్



శంకరపట్నం జూన్ 21 ప్రజాపాలన రిపోర్టర్: కరీంనగర్ జిల్లాలో కేటీఆర్ పర్యటన సందర్భంగా శంకరపట్నం మండలంలోని కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ ను బుధవారం ఉదయం కేశవపట్నం పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ శ్రేణులను అక్రమ అరెస్టుల ద్వారా కేటీఆర్ జిల్లా పర్యటన నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, బిఆర్ఎస్ పాలన ప్రజలకు మంచి చేసే విధంగా ఉంటే కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసే అవసరం లేదని, కాంగ్రెస్ శ్రేణుల అరెస్టులు హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. బిఆర్ఎస్ పార్టీ నిరంకుశ వైఖరిని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా దుయ్యబట్టాయి.

## అర్హులైన ఆరె కులస్తులని బిసి రూ లక్ష పథకంలో చేర్చాలి

**ఆరే సంఘం జిల్లా అధ్యక్షుడు జైరాం**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆర్థికంగా వెనుకబడిన ఆరె కులాన్ని బీసీల రూ లక్ష పథకంలో చేర్చాలని, ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టు పెల్లి జయరాం కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయరాం మాట్లాడుతూ బీసీలలో 15 కులాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం రూ లక్ష పథకాన్ని ప్రవేశపెట్టిందని, దాన్ని మేము స్వాగతిస్తున్నాం అన్నారు. కానీ జాబితాలో ఆరే కులం లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నిర్ణయించి అర్హులై ఉన్న ఆరె కులాన్ని బిసి రూ పతకంలో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఆరె కులస్తులు అక్షరాస్యతలో రాష్ట్ర సగటు కంటే తక్కువ ఉన్నారని, పని గంటలు ఎక్కువ అని, ఆదాయం రాష్ట్ర సగటు కంటి తక్కువ అని, ప్రభుత్వ ఉద్యోగాలలో నామమాత్రంగానే ఉన్నారని, ఆరె కులం ఎక్కువ వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారని అన్నారు. ఆర్య కులస్తుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి మన ఆలోచన చేసి ప్రభుత్వ నిబంధనలకు అర్హులైన ఆరే కులస్తులను ప్రభుత్వం బీసీల రూ లక్ష సహాయ పథకంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు వాసు పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు కోలే బిక్కాజి,సప్త శ్రీనివాస్,,సంతోష్ కుమార్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి చదువుకుంటే... అన్నీ అవే ఇస్తాయి...



హైదరాబాద్, జూన్ 21,:దేశంలో 'బేటీ బచావో–బేటీ పఢావో' కార్యక్రమాన్ని కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం చాలా కాలంగా ప్రచారం చేస్తోంది. దేశంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించడం, వాళ్ల సక్రమంగా చదువు కొనసాగించేలా చూడడం ఈ పథకం ఉద్దేశం. అయితే, మోదీ గవర్నమెంట్ రాకముందే దేశంలో ఇలాంటి పథకం అమల్లో ఉంది. ఆ స్కీమ్ పేరు 'బాలిక సమృద్ధి యోజన'. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి వాళ్ల చదువు స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తుంది. 1997లో, అప్పటి కేంద్ర ప్రభుత్వం 'బాలిక సమృద్ధి యోజన' ప్రారంభించింది. ఈ పథకం ద్వారా... ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి ఆమె 10వ తరగతి చదువు పూర్తయ్యే వరకు, చదువు ఖర్చుల కోసం కేంద్ర ప్రభుత్వం కొంత డబ్బు అందజేస్తుంది. ముందుగా, ఆడపిల్ల పుట్టగానే తల్లికి రూ. 500 ఆర్థిక సాయం అందిస్తారు. ఆ తర్వాత 10వ తరగతి వరకు, ప్రతి దశలో కొంత మొత్తం అందుతూ ఉంటుంది. ఈ స్కీమ్ కోసం అప్లై చేసుకోవడానికి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివశించే పేద కుటుంబాలు మాత్రమే అర్హులు. ఒక కుటుంబంలో ఇద్దరు కుమార్తెలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. బాలిక సమృద్ధి యోజన కింద మీ కుమార్తె పేరును చేర్చడానికి, మీరు కొన్ని రకాల ప్రూఫ్‌లు సబ్మిట్ చేయాలి. ఆడపిల్ల జనన ధృవీకరణ పత్రం తల్లిదండ్రుల నివాస ధ్రువీకరణ పత్రం , తల్లిదండ్రులు లేదా బంధువు గుర్తింపు రుజువు ఇవ్వాలి. ఐడీ ప్రూఫ్ కోసం రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ మొదలైనవాటిని ఉపయోగించవచ్చు. బాలిక సమృద్ధి యోజన కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి, అంగన్‌వాడీ కార్యకర్త వద్ద లేదా, ఆరోగ్య సేవ కేంద్రాలకు వెళ్లి సంబంధిత ఫారం తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి, ఫారాన్ని పూరించిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సబ్మిట్ చేయాలి. ముఖ్యంగా, గ్రామీణ ఉ పట్టణ ప్రాంత లబ్ధిదారులకు ఈ ఫారం భిన్నంగా ఉంటుంది. ఫారాన్ని ఎక్కడ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్నారో, మళ్లీ అదే ప్లాట్‌ఫామ్‌లో సబ్మిట్ చేయాలి. ఫారంలో అడిగిన సమాచారాన్ని మిస్ చేయకుండా నింపాల్సి ఉంటుంది.

బాలికల విద్య సంబంధిత ఖర్చుల కోసం, బాలిక సమృద్ధి యోజన కింద, కేంద్ర ప్రభుత్వం వార్షిక స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది.

1 నుంచి 3వ తరగతి వరకు ప్రతి తరగతికి సంవత్సరానికి రూ. 300
4వ తరగతిలో రూ. 500
5వ తరగతిలో రూ. 600
6 నుంచి 7వ తరగతి వరకు రూ. 700
8వ తరగతిలో రూ. 800
9 నుంచి 10వ తరగతి వరకు రూ. 1000 సాయం అందిస్తారు

బాలిక సమృద్ధి యోజనను గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ద్వారా నిర్వహిస్తారు. పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య శాఖ అధికారులు ఈ పథకాన్ని అమలు చేస్తారు,

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి**
**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 21 (ప్రజాపాలన, ప్రతినిధి) : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి చైర్ పర్సన్ కోవా లక్ష్మి, అడిషనల్ కలెక్టర్ చాహాత్ బాజ్పేయి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక వ్యాధులను, నయం చేసుకోవచ్చని అన్నారు. యోగ చేయడం ద్వారా సంపూర్ణంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# లెక్కల్లో పొత్తులు....
# ప్లస్ ఏంటీ... మైనస్ ఏంటీ...?

హైదరాబాద్, జూన్ 21,:రెండు రాష్ట్రాలలో కూడా ఏడాది లోపే ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో ఎన్నికలకు ఇంకా పదినెలల సమయముండగా.. తెలంగాణలో మాత్రం ఆరు నెలలు మాత్రమే ఉంది. దీంతో రోజులు గడిచే కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతుంది. ఎన్నికలు దగ్గర పడుతున్నాయంటే ముందుగా గుర్తిచ్చేది పొత్తులు, సీట్ల పంపకాలు, అధికార భాగస్వామ్యం. ఇవన్నీ కుదిరితేనే పొత్తులు ఖరారై ఉమ్మడి కార్యాచరణ మొదలవుతుంది. అప్పటి నుండే అసలు సిసలైన యుద్ధం మొదలవుతుంది. అందుకే పొత్తుల అంశాలను ప్రధాన పార్టీలు కనీసం ఎన్నికలకు ఆరు నెలల ముందే నిర్ధారించుకుంటుంటారు. ఆ లెక్కన చూస్తే తెలుగు రాష్ట్రాలలో కూడా పొత్తుల చర్చలకు సమయం ఆసన్నమైంది. ఏపీలో పొత్తులకు కాస్త సమయం ఉన్నా.. తెలంగాణలో మాత్రం వీలైనంత త్వరగా తేల్చేయాల్సి ఉంది. అయితే, ఒక రాష్ట్రంతో మరొక రాష్ట్రానికి రాజకీయ సంబంధాలు ఉండడంతో సహజంగానే ఈ పొత్తుల అంశం రెండు రాష్ట్రాలకి సంబంధించినదిగా చూడాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే వచ్చే నెలలో ఈ పొత్తుల అంశంలో తెలుగు రాష్ట్రాలకి సంబంధించి కీలక పరిణామాలు చోటు చేసుకొనే ఛాన్స్ కనిపిస్తుంది. ఏపీలో ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ–జనసేన ప్రజల మధ్యకి వెళ్లి ప్రభుత్వాన్ని ఎండగడుతున్నాయి. టీడీపీ నుండి లోకేష్ పాదయాత్రలో నిమగ్నమవగా.. జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహీతో బస్సు యాత్ర మొదలు పెట్టారు. ఇది కాకుండా టీడీపీ మ్యానిఫెస్టోతో బస్సు యాత్రకు సన్నాహాలు చేసుకుంటోంది. మరి మ్యానిఫెస్టో అంటే పొత్తులు కూడా తేల్చాలి కదా. పొత్తులతో ఎన్నికలు అంటే మ్యానిఫెస్టో కూడా ఉమ్మడిగానే ఉంటుంది కనుక ఈ యాత్రలోగా ఈ పొత్తులను తేల్చేయాల్సి ఉంది. పైగా ఏపీలో టీడీపీతో పొత్తు అంటే ఎంతో కొంత అది తెలంగాణలో కూడా కచ్చితంగా ప్రభావం చూపుతుంది. ఆ విధంగా చూసినా వచ్చే నెలలో ఈ పొత్తుల వ్యవహారం తేల్చేయాల్సి ఉంది. టీడీపీ–జనసేన–బీజేపీ ఎవరికి వారి ఎత్తులు పై ఎత్తులు ఉన్నా.. ఈసారి కలిసి వెళ్లడమే ఖాయంగా కనిపిస్తుంది. ఒకవైపు పవన్ బీజేపీతో పొత్తులో ఉంటూనే టీడీపీకి సిగ్నల్ ఇచ్చేశారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఒక్కటి కూడా చీల్చేందుకు సిద్ధంగా లేనని స్పష్టత ఇచ్చేశారు. పాత స్నేహితులకు మరోసారి స్నేహ హస్తం అందించాలని బీజేపీ అధిష్టానం కూడా సంకేతాలు ఇస్తోంది. ఈ లెక్కన చూస్తే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఖాయమయ్యే అవకాశమే ఎక్కువగా ఉన్నాయి. అయితే, తెలంగాణలో ఆరు నెలలే సమయం ఉండడంతో పొత్తు ఉంటుందా? ఉండదా అనేది తేల్చేయడం బీజేపీకి ఇప్పుడు చాలా అవసరం.

ఈ క్రమంలోనే పొత్తులు పెట్టుకునే విషయంలో బీజేపీ ఇప్పుడు కూడా క్లారిటి ఇవ్వకపోతే తీవ్రంగా నష్టపోవటం ఖాయం. అందుకనే టీడీపీతో పొత్తు విషయంలో వచ్చే నెలలో బీజేపీ ఫైనల్ డెసిషన్ తీసుకోబోతోందని సమాచారం. అన్నీ అనుకున్నట్లే జరిగితే వచ్చేనెలలో నరేంద్రమోడీ లేదా అమిత్ షా మరోసారి చంద్రబాబుతో భేటీ అవుతారు. అప్పుడు పొత్తులపై క్లారిటీ వచ్చేస్తుందని భావిస్తున్నారు. ముందుగా ఢిల్లీలో భేటీ అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన సంయుక్తంగా సమావేశమై ఉమ్మడి ప్రణాళికను రెడీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో ఈ కూటమి తెలంగాణలో ఎలా పనిచేయనుంది? అసలు ఇక్కడ కలిసే పోటీ చేస్తారా? లేక ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రణాళికలు అమలు చేస్తారా అనేది చూడాల్సి ఉంది.

# ధర్మారెడ్డి వర్సెస్ కొండా మురళి

వరంగల్, జూన్ 21, : తెలంగాణలో ఎన్నికల వేడి పెరిగే కొద్దీ కీలకమైన నియోజకవర్గాల్లో సవాళ్లు, ప్రతి సవాళ్లు పెరుగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల కేటీఆర్ పర్యటన తర్వాత ఒక్క సారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. ఆ పర్యటన సందర్భంగా కేటీఆర్ పై కాంగ్రెస్ నేతలు కొండా మురళి, కొండా సురేఖ తీవ్ర విమర్శలు చేయడంతో.. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి వారికి ఘాటు కౌంటర్ ఇచ్చారు. దాంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం ప్రారంభమయింది. దమ్ముంటే వచ్చి పరకాలలో పోటీ చేసి గెలవాలని కాంగ్రెస్ నేతలు కొండ మురళి, కొండా సురేఖలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సవాల్ విసిరారు. కొండా మురళి, కొండా సురేఖ భాష మార్చుకోవాలన్నారు. పరకాలలో గెలవలేక వరంగల్ పారిపోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఉరికించి కొట్టారని, అదే మళ్లీ భవిష్యత్తులో రిపీట్ అవుతుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ధర్మారెడ్డి వ్యాఖ్యలైప కొండా మురళి స్పందించారు. అసలు ధర్మారెడ్డికి మా ఇంటి గేటు తెలుసా అంటూ ప్రశ్నించారు. నీ అంతు తేల్చడానికే వచ్చాను నేను అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కొండా సురేఖ, తన బిడ్డ భాష బాగోలేదని చెప్పడానికి ధర్మారెడ్డి ఎవరని ప్రశ్నించారు. పైపులు అమ్ముకొని బతికే వాడివని, కడియం శ్రీహరి దగ్గర ఉండి పదవులు పొందిన వాడివని.. నువ్వు కూడా మాట్లాడతావా అని ప్రశ్నించారు. పరకాలలో చేసిన అవినీతి, అక్రమాలు ప్రజలను ఎవరు అడిగినా చెబుతారని .. అలాంటి నువ్వు నాపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు కొండా మురళి. పరకాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చల్లా ధర్మారెడ్డి ఉరికించడం ఖాయమని కొండా మురళి పేర్కొన్నారు. బుల్లెట్లకు ఎదురొడ్డిన చరిత్ర తమదని, కొండా మురళీ ఎప్పటికీ భయపడడని అన్నారు. ధర్మారెడ్డిది నంది పైపులు అమ్ముకుని బతికిన చరిత్ర అని.. మహిళా ఎంపీపీని అవమానించిన నీచమైన చరిత్ర అంటూ ఆరోపించారు. ధర్మారెడ్డి అరాచకాలు భరించలేక ఆయన కార్యకర్తలు తన దగ్గరకు వస్తున్నారని అన్నారు. కేటీఆర్ చెబితేనే ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతున్నారని, భయపడటం తన వంశంలోనే లేదన్నారు కొండా మురళి. తాను సన్నాసుల కాళ్లు మొక్కబోనని.. చెంచాగిరి అనేది బీఆర్ఎస్ పార్టీలోనే పుట్టిందన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పారు. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి మట్టి దొంగ అని, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కొవిడ్ సమయంలో చిన్న చిన్న దుకాణాల దగ్గర కూడా వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారుచెంచాగిరి అనేది బీఆర్ఎస్ పార్టీలో ఉందని పేర్కొన్న కొండా మురళి, తాను ఎక్కడికి రావడానికైనా సిద్ధమని డేటు, టైము ఫిక్స్ చేయమని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీలో దొరల పాలన సాగుతుందన్నారు. మైసమ్మ సాక్షిగా కొండ మురళి చెబుతున్నాడు నిన్ను పరకాలలో ఓడగొట్టటం ఖాయమని పేర్కొన్నారు. అధికారం ఎక్కువ రోజులు ఉండదని కొండా మురళి హెచ్చరించారు. అధికార గర్వం తో మాట్లాడితే దెబ్బ తింటావ్ అని హితవు పలికారు. కొండా మురళి భయపడేవాడు కాదని భయం అనేది తన వంశంలోనే లేదన్నారు. పరకాలలో తాము ధైర్యంగా ప్రచారం చేస్తారని, దమ్ముంటే ఆపాలని సవాల్ విసిరారు. వరంగల్ రాజకీయాలు క్రమంగా ఉద్రిక్తంగా మారుతూండటం.. రాజకీయవర్గాలను సైతం ఆందోళనకు గురి చేస్తోంది. హింసాత్మకంగా మారుతాయేమోనన్న అనుమానాలు

# కాంగ్రెస్ వర్సెస్ టీఆర్ఎస్...

నల్గోండ, జూన్ 21, :సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర నల్గొండ జిల్లాలో కాక పుట్టిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమే టార్గెట్‌గా కాంగ్రెస్ నేతలు విమర్శలు ఎక్కుపెట్టడంతో బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తగ్గేదేలే అంటూ సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఒక వైపు కర్ణాటక ఫలితాలు.. మరోవైపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో.. టీ కాంగ్రెస్‌లో మరింత జోష్ పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భట్టి పాదయాత్ర ఎంటీ తర్వాత రాజకీయంగా ప్రకంపనలు రేగుతున్నాయి. నల్గొండ అభివృద్ధి, బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై భట్టి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నల్గొండ జిల్లాలో తన పాదయాత్రలో కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శల దాడిని కొనసాగిస్తున్నారు భట్టి విక్రమార్క. కేంద్ర విచారణ సంస్థల నుంచి కుటుంబాన్ని కాపాడుకునేందుకే సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ భట్టి ఆరోపించారు. కుటుంబ ప్రయోజనాల కోసమే లొంగిపోయి లాలూచీ పడడం వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను అడగలేక పోయారనీ విమర్శించారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాటలను జనం నమ్మే స్థితిలో లేరని ఆయన విమర్శించారు. ఃఖీను శంకరగిరి మాన్యాలకో, బంగాళా ఖాతంలోనో పడేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. బీఆర్ఎస్ నేతలు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారని, వారికి సీఎం కేసీఆర్ అడ్డుకట్ట వేసేందుకు యత్నిస్తున్నారని భట్టి చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిపై గుత్తా, సుఖేందర్ రెడ్డి మంత్రి జగదీష్ రెడ్డిలకు సోయలేదన్నారు. భట్టీ కామెంట్స్ బీఆర్ఎస్‌లో కాకరేపాయి. ఆయన వ్యాఖ్యలపై మంత్రి జగదీశ్‌రెడ్డి ఘాటుగానే స్పందించారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండలో జరిగిన విద్యాదినోత్సవం సంబరాల్లో పాల్గొన్న జగదీశ్‌రెడ్డి.. బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే క్షమాపణ చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జరిగిన అభివృద్ధిని నిరూపిస్తే కాంగ్రెస్ నేతలు ముక్కులు నేలకు రాస్తారా? అంటూ సవాల్ విసిరారు. తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధికి దశాబ్ది ఉత్సవాలే నిలువెత్తు తార్కాణమన్నారు. మొత్తంగా.. కర్ణాటక గెలుపు తర్వాత జోష్ మీదున్న కాంగ్రెస్ నేతలు.. బీఆర్ఎస్‌ను గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. ఐతే.. తెలంగాణ అవతరణ దినోత్సవాల జోష్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్ విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. దీంతో నల్గొండ పొలిటికల్ పిక్చర్ ఆసక్తిగా మారింది.

# మరో వివాదంలో రాజయ్య



వరంగల్, జూన్ 21,:స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి ఓ మహిళా సర్పంచ్ నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. హన్మకొండ జిల్లా జానకీపురం మహిళా సర్పంచ్ నవ్య ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. తాను గతంలో చేసిన లైంగిక ఆరోపణలకు సంబంధించి ఆధారాల టేపులు ఇవ్వాలని రాజయ్య తనపై ఒత్తిడి చేయిస్తున్నారని ఆరోపించారు. తన అనుచరులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. తనకు తన భర్తకు మధ్య చిచ్చు పెట్టాలని ఎమ్మెల్యే రాజయ్య చూస్తున్నారని నవ్య వ్యాఖ్యలు చేశారు. తన భర్తతో సహా ఎమ్మెల్యే రాజయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, దీనిపై మరోసారి తాను ఫిర్యాదు చేస్తానని నవ్య చెప్పారు. కొద్ది రోజుల క్రితం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై మహిళా సర్పంచ్ లైంగిక ఆరోపణలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే రాజయ్య తనను లైంగికంగా వేధిస్తున్నారని, హన్మకొండ జిల్లా జానకీపురం సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు చేశారు. తన మాట విననందుకు తనపై రాజయ్య లైంగిక వేధింపులకు దిగుతున్నారని నవ్య ఆరోపించింది. తనకు ఎమ్మెల్యే కాల్ చేసి బయటకు రమ్మంటున్నారని, కోరికతోనే పార్టీ టికెట్ ఇచ్చానని వేధిస్తున్నాడని నవ్య ఆరోపించారు. మరోవైపు నవ్య తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే రాజయ్య ఖండించారు. గత మార్చిలో మహిళా సర్పంచ్ ఎమ్మె?ల్యే రాజయ్యపై లైంగిక ఆరోపణలు చేశారు. నవ్య ఆరోపణలను సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్ వేధింపుల ఆరోపణలపై విచారణకు ఆదేశించింది. అయితే, అధిష్ఠానం ఆదేశాలతో ఆరోపణలు చేసిన సర్పంచ్ నవ్య ఇంటికి వెళ్లి అదే నెలలో రాజయ్య సర్దిచెప్పారు. ఇటీవల జరిగిన పరిణామాలకు చింతిస్తున్నానని తెలిపారు. తనకు నలుగురు చెల్లెళ్లు ఉన్నారని, మహిళల ఆత్మగౌరవం కోసమే తాను పనిచేస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రాణం ఉన్నంత వరకు మహిళలకు సహకారం అందిస్తానని అన్నారు. ఇటీవల జరిగిన కొన్ని పొరపాట్లకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. అభివృద్ధి విషయంలోనే నాపై ఆరోపణలు వచ్చాయని అన్నారు. జానకీపురం అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నానని చెప్పారు. సర్పంచ్ నవ్య ప్రవీణ్ కుమార్ లను కాపాడుకుంటానని అన్నారు. పార్టీ అధిష్టానం కూడా జానకీపురం గ్రామం అభివృద్ధి చేయాలని ఆదేశించిందని అన్నారు. ప్రవీణ్ ను చూసే సర్పంచ్ కు టికెట్ ఇచ్చానని, నవ్యను చూసి కాదన్నారు. స్టేషన్ ఘనపూర్ లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసని అన్నారు. తనపై కొందరు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా ఎదుర్కొలేకే తనపై లైంగిక ఆరోపణలు చేస్తున్నారని భావోద్వేగానికి గురయ్యారు. 63 ఏళ్ల వయసున్న తనపై ఇలాంటి ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. దమ్ముంటే ఫేస్ టూ ఫేస్ రాజకీయాలు చేయాలని.. తాడోపేడో తెలుసుకుందామని ఎమ్మెల్యే సవాలు విసిరారు. అయితే ఏ సర్వే చూసిన తాను ముందు వరుసలో ఉన్నానని, తనను నిజాయితీగా ఎదుర్కోలేక కొందరు శవ రాజకీయాలు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. ఎవరరెన్ని ఇబ్బందులు పెట్టిన ఫాదర్ కొలంబో ఆశిస్సులతో ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని స్పష్టం చేశారు. ఎంతో ఆత్మీయంగా తాను మమత అనురాగాలు పంచిపెడుతూ మహిళల గౌరవాన్ని పెంచే విధంగా మగవారితో సమానంగా రాణించాలని ప్రోత్సహిస్తున్నానని, వాటిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలతోపాటు స్వపక్ష నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

## గులాబీ కండువాలు కప్పుకున్న గాండ్లగూడ యువకులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 21 ప్రజాపాలన ప్రతినిధియాచారం గ్రామ అనుబంధ గ్రామమైన గాండ్లగూడ గ్రామానికి చెందిన 50మంది వివిధ పార్టీల యువకులు, మహిళలు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారిని కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పశ్చా భాష, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, వార్డు సభ్యులు కృష్ణ, యువ నాయకులు ఖాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడిన మండల సిపిఎం బృందం



బోనకల్, జూన్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని చిన్న బీరవల్లి ,నారాయణపురం, రాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల ఉపాధి హామీ పనుల వద్దకు బుధవారం మండల సిపిఎం బృందం చిన్న బీరువల్లి, నారాయణపురం జోన్ కన్వీనర్ చింతలచెరువు కోటేశ్వరావు , రాపల్లి, బ్రాహ్మణపల్లి జోన్ కన్వీనర్ కిలారు సురేష్ వెళ్లి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి ప్రభుత్వం నుండి అందుతున్న సౌకర్యాల గురించి, అందని అసౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ చింతలచెరువు కోటేశ్వరావు మాట్లాడుతూ ఉపాధి హామీ సంబంధించిన సమస్యలు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డు తదితర సమస్యలు ఉన్న వారు ఈ సమస్యలపై ఈనెల 22వ తారీకు మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో మహిళ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన హోంమంత్రి మహమూద్ అలీ మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్21 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్లో పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోంమంత్రి మహమూద్ అలీ, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చెల్ జిల్లాలో మొదటి మహిళా పోలీస్ స్టేషన్ రావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ పోలీసు వ్యవస్థ మన తెలంగాణలోనే ఉందన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో పోలీసుల పనితీరు హర్షణీయం. దేశంలోనే అత్యధిక సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన రాష్ట్రం మన తెలంగాణ అని, దేశంలోనే పెద్ద కమిషనరేట్ మన రాచకొండ. షీ టీమ్స్, భరోసా కేంద్రాలు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి డిసిపి జానకి, ఏసీపి నరేష్ రెడ్డి, ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, ఉప్పల్ నూతన మహిళ ఇన్స్పెక్టర్ గా మంజుల, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పన్నల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, మహిళలు, స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ లో విద్యుత్ లోక్ అదాలత్..



తల్లాడ, జూన్ 21 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ జేఏఈ భాను, శ్రీనివాసాచారి, ఏడిఈ ఖాదర్ బాబా హాజరై మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీలకు సబ్సిడీ కల్పిస్తుందని, 100 యూనిట్లు లోపు విద్యుత్ సరఫరా వాడుకున్న వారికి సబ్సిడీ వర్తిస్తుందన్నారు. అర్హులైన వినియోగదారులు తమ కుల సర్టిఫికెట్లను విద్యుత్ కార్యాలయంలో అప్పగించాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈ రాజేష్, లైన్ మెన్ శ్రీనివాసరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవం పలు దేవాలయం చర్చి మసీదుల్లో పూజలు సర్వ మతాల ప్రార్ధనలు



మధిర రూరల్ జూన్ 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత,కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి ఐన తరువాత రాష్ట్రంలో సర్వమతలకు గతంలో కంటే సమాన గౌరవం అందుతుంది తెలంగాణా లో ఉన్న సర్వమతల వారు అన్న దమ్ములు ల కలిసి మెలిసి ఉంటున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాల వారు వారి వారి పండగలను గతంలో కంటే గొప్పగా, ఆనందంగా, స్వేచ్ఛగాజరుపుకుంటున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు జరుపుకుంటున్న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఇతర మత ప్రార్ధన మందిరాల్లో వివిధ కార్యక్రమాలలో బాగంగా ఈ రోజు మధిర శివాలయాం లో హిందు సోదరులతో కలిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అభిషేకాలు ప్రత్యేక పూజలలో పాల్గొన్నాను. ఆనంతరం మెయిన్ రోడ్ లో వరసిద్ది వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలలో పాల్గొని నూతన మంచినీళ్ళ బోరును ప్రారంబించారు. అంబేడ్కర్ సెంటర్ నందు గల మిలీనియం సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ లో క్రైస్తవ సోదరులతో కలిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలో పాల్గోన్నారు. అనంతరం మధిర మున్సిపాలిటి పరిధిలో రెండో వార్డ్ లో గల పిరనే పీర్ అబ్దుల్ ఖాదర్ జీలని దర్గా లో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలో చేసారుఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రం లో ఉన్న సర్వ మతాలకు సమాన అవకాశాలు, దసరా పండుగ సందర్భంగా హిందూ సోదరులకు బతుకమ్మ చీరలు, రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తొఫాలు,క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుక లాంటి మరెన్నో కార్యక్రమాలను అన్ని మతాలను సమన్వయం చేస్తూ అన్ని మతాలవారు మతకల్లోలాలు జరగకుండా సోదర భావంతో కలిసిమెలిసి ఉండే విధంగా అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు వినాయకుడి గుడి చైర్మన్ శంకరాచారి రామాలయం చైర్మన్ పల్లపోతుల ప్రసాద్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామారావు మండల టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు శ్రీనివాస్ అరిగి శ్రీనివాస్ అప్పారావు వివిధ మత పెద్దలు,వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు హాజరైనారు.

## యోగ డే సందర్భంగా యోగాసనాలు చేసిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్



మేడిపల్లి, జూన్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ డివిజన్ రవీంద్ర నగర్ కాలనీలో కెప్టెన్ వీరరాజారెడ్డి స్మారక ఉద్యానవనంలో ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యోగ గురువుల పర్యవేక్షణలో స్థానిక కాలనీవాసులు, నాయకులతో కలిసి యోగాలో పాల్గొని యోగాసనాలు వేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంచర్ల సోమిరెడ్డి, చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు సంజయ్ పటేల్, సుమన్ రావు, సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 21 ప్రజాపాలన ప్రతినిధి : యాచారం మండలం గ్రామం చింతుల్ల జోన్లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకుడు ఎం జె వినోద్ కుమార్ మాట్లాడుతూ చింతుల్ల గ్రామంలో అత్యధికంగా భూ సమస్యలు ప్రజలకి ప్రమాదకరంగా గ్రామం మొత్తం ఇంటింటికి ఆనుకొని కరెంటు వైర్లు ఉన్నాయి డ్రైనేజ్ సిసి రోడ్ రేషన్ కార్డ్ పెన్షన్ మిషన్ భగీరథ నల్లల చర్రాలు తీసేసి అనేక మందికి వాటర్ రావడం లేదు ఇంటి స్థలాలు లేక ప్రజలు నానా రకాలుగా చాలా ఇబ్బందులు పడుతున్నారు బి ఆర్ఎస్ ప్రభుత్వం ఈ 9 ఏళ్ల పాలనలో భూ సమస్యలు దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఇంటికో ఉద్యోగం అని ఇలా మాయ మాటలు చెప్పి ప్రజలు నట్టేట ముంచారు ప్రజా సమస్యలు కుప్పలు కుప్పలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయి వీళ్లు ప్రజలకు చేసింది ఏమి లేదు ఈ సర్వేలో పాల్గొన్న సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మహేందర్ సిపిఎం పార్టీ నాయకులు ఎన్ బుగ్గ రాములు జంగయ్య ఏర్పుల వీరయ్య మంగలి రాములు చాకలి రాజయ్య కో ఆప్షన్ సభ్యులు ఎస్ జగన్ ప్రైమరీ స్కూల్ చైర్మన్ ఎం యాదగిరి ప్రజాసంఘాల నాయకులు ఎన్ రవికుమార్ కె నరసింహ బి భూషణ్ ఏం రూపేందర్

## డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, జూన్21 (ప్రజాపాలన ప్రతినిధి) హబ్సిగూడ డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్లోని వెంకటరెడ్డి నగర్లో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్య ఉందని తెలపడంతో జలమండలి ఏఈ రవీందర్ ను పిలిపించి వారికి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో డ్రైనేజీ, మంచినీటి సమస్య ఏదైనా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి ,సీనియర్ నాయకులు పూజారి సోమయ్య గౌడ్, స్థానికులు గడ్డం నరసింహ, గుడుగుంట్ల మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



మేడిపల్లి, జూన్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ జన్మదిన సందర్భంగా రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ టీటీడీ దేవాలయం దగ్గర 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదుపరి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో నగర మేయర్ చేతులమీదగా 150 మంది వికలాంగులకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ విజయలక్ష్మీ మాట్లడుతూ తన జన్మదిన సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయటం చాల సంతోషాన్నికలిగించిందని,ఈ శుభ సందర్భంగా గంథం జోత్స్నా నాగేశ్వరావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,సంపత్ రావు,శ్రీనివాస్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు శంకర్ అన్న,వెంపటి శ్రీను,చంబు సాయి,ఆలే రమేష్,శ్రీకాంత్ గౌడ్,మధు ముత్యాల,రఘు గౌడ్,మద్దురి శ్రీనివాస్,మహేందర్ ,చందర్,రవి,నందు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర పాత కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



మధిర జూన్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మధిర పాత కోర్టు ఆవరణలో యోగాభ్యాసము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర అదనపు జూనియర్ సివిల్ జడ్జి టి. కార్తీక్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాభ్యాసము వల్ల మనిషికి శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జన్ను భద్రయ్య న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్మోహన్రావు, మేడేపల్లి సతీష్, కాకాని విజయ్ కుమార్ ,కోర్టు సిబ్బంది తోట వెంకన్న, అశోక్, అలీ, జాంబాబు, భారతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



మధిర రూరల్ జూన్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యోగా గురుజి నాళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా వల్ల ఉపయోగాలు, ఆసనాలు, ధ్యానం, ప్రాణాయామం మరియు జనరల్ ఎక్సర్సైజులు సూర్య నమస్కారాలు నేర్పించి యోగ యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. తదుపరి యోగా సాధకులు నాళ్ల శ్రీనివాసరావు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, యోగ సీనియర్ గురువు వనమా వేణుగోపాలరావు సూరి పుల్ల ఖండం చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు, వికాస తరంగిణి అధ్యక్షుడు కుంచం కృష్ణారావు, బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కుంచం మల్లేశ్వరి, బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి నాయకులు చిలువేరు సాంబ, బిజెపి నాయకులు యోగేశ్వరరావు, యోగా సాధకులు, మందడపు రామారావు, నాగేశ్వరమ్మ, అప్పారావు, వెంకటరావు, స్వర్గం శ్రీనివాసరావు, మూర్తి, శ్రీనివాసరెడ్డి, వనమా కిరణ్ కుమార్, జ్యోతి, అరుణ, వెంకటేశ్వరరావు, కృష్ణ , చల్ల సత్యనారాయణ, నితిన్ సాయిరాం, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక దినోత్సవంలో సంగారెడ్డి కలెక్టర్



హైదరాబాద్ 21 జూన్ ప్రజాపాలన:తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు ఆధ్యాత్మిక దినోత్సవం విజయవంతంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ దేవస్థానంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవం విజయవంతంగా జరుపుకున్నారు. దేవాలయంలో పురోహితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు నియోజకవర్గ శాసనసభ్యులు జి. మైపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

## నాకు ఆ పదవి ఇష్టం లేదని తెగేసి చెప్పిన అజిత్ పవార్




ముంబై: శరద్ పవార్ సారథ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో ఇటీవల తలెత్తిన లుకలుకలన్నీ సద్దుమణిగాయని అనుకుంటున్న తరుణంలో మరో కీలక పరిణామం చేటుచేసుకుంది. తనకు అసెంబ్లీలో ఎన్సీపీ విపక్ష నేత పదవిపై ఆసక్తి లేదని, పార్టీ బాధ్యత అప్పగించమని అధిష్ఠానాన్ని పవార్ మేనల్లుడు, ఎన్సీపీ కీలక నేత అజిత్ పవార్ కోరారు. విపక్ష నేత బాధ్యత నుంచి తనను రిలీవ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ఆర్గనైజేషన్లో తనకు బాధ్యత అప్పగించాలని, ఏ బాధ్యత ఇచ్చినా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ముంబైలో బుధవారంనాడు జరిగిన ఎన్సీపీ 24వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

# అస్సలు ఊహించని విధంగా "సలార్".!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రాల్లో ఇక నెక్స్ట్ రిలీజ్ సిద్ధంగా ఉన్న భారీ యాక్షన్ థ్రిల్లర్ సినిమానే "సలార్". మరి సలార్ ది సాగా లా ప్లాన్ చేసిన ఈ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ ని అయితే దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తుండగా ఈ సినిమాపై లేటెస్ట్ గా మరికొన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు బయటకి వచ్చాయి. ఈ చిత్రం కేజీయఫ్ చిత్రాలను మించి ఎన్నో రెట్లు యాక్షన్ ఎలిమెంట్స్ తో ఫిల్ అయ్యి ఉండగా హాలీవుడ్ సెన్సేషనల్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్ టైప్ ఫీస్ట్ ని అయితే ఈ చిత్రం అందిస్తుంది అని టాక్ బయటకి వచ్చింది. ఈ చిత్రం ఖచ్చితంగా ప్రతి ఒక్కరి అంచనాలు ఊహలకు అందని విధంగా ఉండబోతుంది అని మేకర్స్ చెప్తున్నారు. అలాగే ఈ సినిమాని డార్క్ సెంట్రిక్ థీమ్ లో తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. దీనితో అయితే ఐమ్యాక్స్ వెర్షన్ లో మూవీ లవర్స్ కి అయితే నెక్స్ట్ లెవెల్ ట్రీట్ ని ఈ సినిమా అందిస్తుందని కూడా సమాచారం. మొత్తానికి అయితే ఒక పవర్ ప్యాకెడ్ ఎలిమెంట్స్ తో సలార్ ఇప్పుడు రాబోతుంది అని చెప్పాలి. ఇక ఇదెలా ఉంటుందో తెలియాలి అంటే ఈ సెప్టెంబర్ వరకు ఆగాల్సిందే.

# పవన్ "ఓజి" షూట్ పై లేటెస్ట్ బజ్.!




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అయితే తన పొలిటికల్ టూర్ లో బిజీగా ఉండడంతో మళ్ళీ తాత్కాలికంగా అయితే తన సినిమాల షూట్ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో అయితే పవన్ అమితంగా ఆసక్తి కనబరుస్తున్న సాలిడ్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ఓజి" కూడా ఒకటి. మరి పవన్ టాలెంట్ కి కరెక్ట్ సినిమా ఇది కావడంతో పవన్ ఫ్యాన్స్ కూడా ఎంతో ఎగ్జైట్ అవుతుండగా ఈ సినిమా షూట్ పై అయితే లేటెస్ట్ బజ్ ఇప్పుడు తెలుస్తుంది. ఈ సినిమాలో ఇప్పుడు పవన్ లేని పోర్షన్స్ షూటింగ్ జరుగుతున్నాయట. ప్రస్తుతం ముంబై లో ప్రీ ఇంటర్వెల్ కి సంబంధించి కొన్ని కీలక సీక్వెన్స్ లను దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్నాడని సమాచారం. ఇక మరికొన్ని రోజుల్లో పవన్ కూడా జాయిన్ కానున్నాడు. మరి ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# ఆదిపురుష్ ఎఫెక్ట్.. దేవరకి అతను ప్లస్ అవుతాడా..?



కమర్షియల్ సినిమా హిట్ లో హీరో ఎంత ముఖ్య పాత్ర పోషిస్తాడో విలన్ గా కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉంటాడు. బలమైన హీరోకి అంతే బలమైన విలన్ పెట్టడం అన్నది కామన్. శత్రువు ఎంత బలవంతమైన వాడైతే హీరో అతని మీద గెలవాలంటే మరింత బలవంతంగా మారుతాడు. స్టార్ సినిమాల్లో ఈ విలన్ వేషాలు నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయి. ఒకప్పుడు విలన్ అంటే వారు సెపరేట్ గా ఉంటారు. కానీ ఇప్పుడు విలన్ పాత్ర మరింత పండటం కోసం ఇతర భాషల్లో హీరోలని విలన్ గా ఒప్పిస్తున్నారు. తెలుగు సినిమాల్లో విలన్ పాత్రలకు కోలీవుడ్ బాలెవుడ్ నుంచి హీరోలను పాపులర్ స్టార్స్ ని దించుతున్నారు. లేటెస్ట్ గా యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ నటిస్తున్న దేవర సినిమా కోసం విలన్ గా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ ను తీసుకున్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాలో సైఫ్ విలన్ గా నటించడం ప్రాజెక్ట్ మీద స్పెషల్ క్రేజ్ ఏర్పడేలా చేసింది. ఇన్నాళ్లు బాలీవుడ్ సినిమాలను చేసిన సైఫ్ మొదటిసారి సౌత్ సినిమా అదే తెలుగు సినిమా చేస్తున్నారు. ఆల్రెడీ ఆదిపురుష్ లో ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. ఆదిపురుష్ సినిమా బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. ప్రభాస్ రాముడిగా రావణాసురుడిగా సైఫ్ అలీ ఖాన్ నటించిన ఆదిపురుష్ డివైడ్ టాక్ తెచ్చుకుంది. ముఖ్యంగా రావణాసురుని పాత్రని ఓం రౌత్ డిజైన్ చేసిన విధానం ఆడియన్స్ ని మెప్పించలేక పోయింది. ఇక నాసిరకం గ్రాఫిక్స్ కూడా ఆదిపురుష్ రిజల్ట్ మీద ఎఫెక్ట్ చూపించింది. అయితే ఆదిపురుష్ లో రావణాసురుడిగా నటించిన సైఫ్ ఎన్.టి.ఆర్ దేవరలో నటిస్తున్నాడు. ఆదిపురుష్ ఎఫెక్ట్ దేవర మీద ఉంటుందా అన్న డౌట్ రేజ్ అవుతుంది. ఆదిపురుష్ లో నటన పరంగా సైఫ్ ఓకే అనిపించినా అతన్ని ప్రొజెక్ట్ చేసిన విధానం లో డైరెక్టర్ ఓం రౌత్ ఫెయిల్ అయ్యాడు. సైఫ్ ని సరిగా వాడుకోలేదు దర్శకుడు. ఇక దేవర సినిమా విషయానికి వస్తే సినిమాలో సైఫ్ అలీ ఖాన్ పవర్ ఫుల్ విలన్ గా కనిపిస్తారట. ఎన్.టి.ఆర్ క్యారెక్టర్ కి ఈక్వల్ గా విలన్ పాత్రని రాసుకున్నాడట కొరటాల శివ. ఆదిపురుష్ లో సైఫ్ నటనకు దేవరలో సైఫ్ కి పూర్తిగా మార్పు ఉంటుందని. అతన్ని కొత్త యాంగిల్ లో చూపించబోతున్నారని తెలుస్తుంది. దేవరలో విలన్ గా సైఫ్ మరోసారి తన సత్తా చాటాలని చూస్తున్నారు. అయితే ఎంత చేసినా సరే ఆదిపురుష్ ఎఫెక్ట్ దేవర మీద ఉంటుందా అన్న డౌట్ అయితే ఉంది. కానీ దేవర కథ వేరు.. ఆ సినిమాలో పాత్రలు వేరు. తప్పకుండా కొరటాల శివ సైఫ్ ని నెక్స్ట్ లెవెల్ లో చూపిస్తారని చెప్పొచ్చు. దేవర సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాను 2024 ఏప్రిల్ 5న రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఆర్.ఆర్.ఆర్ తర్వాత దేవరగా వస్తున్న తారక్ ఈ సినిమాతో పాన్ ఇండియా వైడ్ గా తన స్టామినా ఏంటో చూపించాలని ఫిక్స్ అయ్యాడు.

# కన్నడ సినీ ప్రేమికుల కోసం మహేష్ బాబు...!






సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటికే ఏషియన్ సినిమాస్ తో కలిసి AMB సినిమాస్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేశాడు. గతంలో ఉన్న మల్టీప్లెక్స్ లు.. కొత్తగా వచ్చిన మల్టీప్లెక్స్ లు అన్నింటిలోకి కూడా AMB సినిమాస్ ప్రత్యేకంగా నిలవడంతో పాటు... పెద్ద సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అన్నట్లుగా నిలుస్తున్న విషయం తెల్సిందే. హైదరాబాద్ కి ప్రత్యేక ఆకర్షణగా ఉండే AMB సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో కూడా సినీ ప్రేమికులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం అందుతోంది. బెంగళూరులోని గాంధీ నగర్ ప్రాంతంలో కపాలి థియేటర్ ను ఏషియన్స్ సినిమాస్ తో కలిసి కొనుగోలు చేసిన మహేష్ బాబు త్వరలోనే భారీ మల్టీప్లెక్స్ ను నిర్మించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒకపాలి థియేటర్ స్థానికంగా మంచి గుర్తింపు ఉన్న థియేటర్. పురాతన థియేటర్ లను ఈ మధ్య కాలంలో రీ మోడల్ చేయడంతో పాటు కొన్ని థియేటర్లను మల్టీప్లెక్స్ లుగా మార్చుతున్నారు. అందులో భాగంగానే ఏషియన్ సినిమాస్ వారు బెంగళూరు గాంధీ నగర్ కు చెందిన కపాలి థియేటర్ ను మల్టీప్లెక్స్ గా రీ మోడల్ చేయబోతున్నారట. AMB సినిమాస్ పేరుతోనే ఈ కొత్త మల్టీప్లెక్స్ ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ భారీ మల్టీప్లెక్స్ బెంగళూరులో ఉన్న మల్టీప్లెక్స్ అన్నింటిలోకి పెద్దగా.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించిన థియేటర్ గా నిలువబోతుంది. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నట్లుగా కూడా సమాచారం అందుతోంది. పది స్క్రీన్ లు కలిగి ఉండే బెంగళూరు మల్టీప్లెక్స్ ను గాంధీ నగర్ లో నిర్మిస్తున్నట్లు ఏషియన్ సినిమాస్ కు చెందిన వారు పేర్కొన్నారు. అదే కాకుండా హైదరాబాద్ లోని ప్రముఖ థియేటర్ సుదర్శన్ ను కూడా ఏషియన్ సినిమాస్ వారు తీసుకుని మల్టీప్లెక్స్ గా రీ మోడల్ చేస్తున్నట్లుగా ఇటీవలే అధికారికంగా ప్రకటన చేశారు. ఈ మల్టీప్లెక్స్ లో కూడా మహేష్ బాబు పెట్టుబడి పెడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. అయితే అది AMB సినిమాస్ పేరుతో ప్రారంభిస్తారా లేదా అనేది క్లారిటీ రావాల్సి ఉంది.

# రష్మిక బిగ్ మూవీ.. ఓ పనైపోయింది



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన ఈ మధ్య హిందీ లో వరుస ఆకాశాలు అందుకుంటూ స్పీడ్ పెంచుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ లో రెండు సినిమాలు కంప్లీట్ చేసిన ఈ బ్యూటీ రణబీర్ కపూర్ కి జోడీ గా యానిమల్ లో ప్రస్తుతం నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని టి-సిరీస్ నిర్మిస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. తాజాగా రష్మిక యానిమల్ షూటింగ్ కి సంబంధించి తన లాస్ట్ డేని కంప్లీట్ చేసింది. ఈ విషయాన్ని ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలు షేర్ చేసుకొని పంచుకుంది. రణబీర్ కపూర్ సందీప్ రెడ్డి వంగా తో పాటు మొత్తం యానిమల్ టీమ్ తో కలిసి దిగిన ఫోటోలని రష్మిక పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. యానిమల్ షూటింగ్ లో నైట్ షూటింగ్ తో నా లాస్ట్ డే కంప్లీట్ చేసినట్లు రష్మిక మందన అందు లో రాసుకొచ్చింది. తనకి సంబందించిన సీక్వెన్స్ అన్ని పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 50 రోజుల షూటింగ్ షెడ్యూల్ ని ఫినిష్ చేసుకొని ఆమె యానిమల్ టీమ్ కి సెండాఫ్ చెప్పేసి హైదరాబాద్ తిరిగి వస్తోంది. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేస్తోన్న పుష్ప 2 మూవీ షూటింగ్ లో ఆమె జాయిన్ కానుంది. ఈ సినిమాకి సంబందించిన బన్నీ రష్మిక మధ్య కీలక ఎపిసోడ్స్ షూటింగ్ చేయడానికి సుకుమార్ ప్లాన్ చేస్తున్నారు. ఇక యానిమల్ సినిమాకి ప్యాకప్ చెప్పిన సందర్భంగా ఫోటోలు పంచుకోవడం తో ఆసక్తికరంగా ఆమె పోస్ట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు యానిమల్ మూవీ కోసం 50 రోజుల షూటింగ్ చేశా ను. ఈ రోజుతో నా పార్ట్ అంతా కంప్లీట్ అయ్యింది. యానిమల్ టీమ్ ని వదిలేస్తూ ఉంటే చాలా లోన్లీగా ఫీల్ అవుతున్నా. ఇన్ని రోజులు చాలా ఇష్టంగా వారి తో కలిసి పని చేశాను. టీమ్ అంతా నన్ను అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. అందరికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. సందీప్ రెడ్డి వంగా గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతని మేకింగ్ విజన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చాలా నిబద్ధతతో పని చేస్తారు. నటులకి కావాల్సినంత స్వేచ్ఛ ఇస్తారు. కచ్చితంగా యానిమల్ లో నా పాత్ర మీ అందరికి నచ్చుతుంది అంటూ రష్మిక రాసుకొచ్చారు. ఈ ఫోటోలు పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.

# లిటిల్ మెగా ప్రిన్సెస్ పిక్ పై క్లారిటీ.!



నిన్ననే మెగా కుటుంబం ఇంట తమకి ఎంతో ప్రీతికరమైన రోజు ఆంజనేయ వారం మంగళవారం నాడు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తన భార్య ఉపాసన కొణిదెల లు తల్లిదండ్రులు అయ్యిన సంగతి తెలిసిందే. దీనితో అభిమానులు సహా మెగా ఫ్యామిలీ ఇంట పండుగ వాతావరణం నెలకొంది. అయితే ఈ శుభవార్తలో లిటిల్ మెగా ప్రిన్సెస్ ఆ పాపాయే అంటూ కొన్ని పిక్స్ అయితే సోషల్ మీడియాలో బాగా వైరల్ కావడం జరిగింది. మరి ఈ వైరల్ అవుతున్న పిక్ అయితే చరణ్ కూతురిది కాదని అది ఫేక్ ఫోటో మాత్రమే అందులో ఎలాంటి నిజం లేదని తెలుస్తుంది. అయితే చాలా మంది ఆ ఫోటో నే నిజం అనుకోని నమ్మారు. అయితే ఓ మంచి రోజున అవన్నీ బయటకి వస్తాయని చెప్పొచ్చు. ఇక చరణ్ అయితే ప్రస్తుతం మావెరిక్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో "గేమ్ చేంజర్" అనే భారీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ షూట్ లో చరణ్ త్వరలోనే పాల్గొననున్నాడు.

జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం
బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%,ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.

శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989.